తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శనివారం డిసెంబర్ 13 2025 | సంపుటి :03 | సంచిక :163 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## చైనా వృత్తి నిపుణులకు గేట్లు బార్లా..

### వీసా నిబంధనల్లో భారత్ సడలింపులు..!



- చైనా వృత్తి నిపుణులకు వీసా నిబంధనల్లో భారత్ సడలింపులు చేసింది.
- భారత ప్రభుత్వం చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది.
- ఈ మార్పులు ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం కావడానికి కీలకమని భావిస్తున్నారు.
- ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.
- వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించారు.

చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా భారత ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇది కీలక అడుగు కానుంది. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని వెల్లడించింది. వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించడంతో పాటు కొన్ని పరిశీలన స్థాయిల్ని తొలగించారని అధికారులు వెల్లడించారు.

రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామనే నెపంతో అమెరికా భారత్‌పై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలోనే ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు.

పేజి 2లో

## నిరాహార దీక్ష

### చేపట్టనున్న అన్నాహజారే



2లో

## అందరినీ చంద్రుడిపైకి తరలించాలా..?

### సుప్రీంకోర్టు అసహనం



భూకంపాలపై దాఖలైన పిటిషన్‌పై ఉద్దేశించి సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. భారత్‌లో 75 శాతం మంది భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో నివసిస్తున్నారని, ఈ ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు కలిగే నష్టాన్ని తగ్గించే దిశగా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

పేజి 2లో

# 15న సీఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ



రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

### కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్



ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు.

పేజి 2లో



## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

- ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత
- శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ

అమరావతి,డిసెంబర్12:ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు.

పేజి 2లో

## గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డేకు భారీ స్పందన

### వేలసంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు
### సక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం పై సదస్సు



హైదరాబాద్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు మూడవ రోజు శుక్రవారం నాడు వేలాది మందితో కిటకిటలాడింది. 'రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్' అనే అంశంపై ప్రారంభమైన సెషన్‌కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు.

## మెస్సీ- సీఎం మ్యాచ్..

### టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలి: సీపీ

- 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.



2లో

## గోవిందరావు పేట సర్పంచ్‌గా శ్రీలత ఎన్నిక

### ఫలించని మంత్రి సీతక్క ప్రచారం

ములుగు జిల్లా మేజర్ గ్రామపంచాయితీ గోవిందరావు పేట సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపర్చిన శ్రీలత ఎన్నికయ్యారు. గురువారం ఓట్ల లెక్కింపులో ఆమె విజేతగా నిలిచారు. సీతక్క ఐదు సార్లు ప్రచారం నిర్వహించినా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి అపజయమే ఎదురైంది. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాకులమర్రి శ్రీలత భారీ మెజార్టీతో విజయం సాధించారు.

పేజి 2లో



## పార్టీ నుంచి వెళ్లగొట్టారు..

### ఇంకా కళ్లు చల్లబడలేదా?: కవిత



హైదరాబాద్: కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ..

పేజి 2లో

## వెలిగొండ ప్రాజెక్టులో జగన్ మోసం

### తెలియాలనే రైతులతో కలిసి సమీక్ష: నిమ్మల

పెద్దదోర్నాల: ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ లైనింగ్ పనులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు.

పేజి 2లో



# సంపాదకీయం

## ఇంటా బయటా ఉత్తమ పౌరులు

నేను అనేక సంవత్సరాలుగా రాస్తున్న ఈ కాలమ్‌లో నా కుటుంబం గురించి ఎప్పుడూ ప్రస్తావించలేదు. ఇప్పుడు అందుకు ఒక మినహాయింపునిస్తున్నాను. మా అమ్మగారు గతవారం మరణించారు. మా నాన్నగారు చనిపోయిన పన్నెండు సంవత్సరాలకు ఆమె శాశ్వతంగా కన్నుమూశారు. ఇరువురూ విస్తృతంగా ప్రసిద్ధులు కారు. అయితే ఆదర్శప్రాయులు అయిన తల్లిదండ్రులు. ఆ ఆదర్శప్రాయతలో గుర్తుచేసుకోవల్సిన కొన్ని ఇతర విషయాలు ఉన్నాయి. మొహమాటంలేని స్వోత్కర్షలకు పోకుండా, వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేలు తలపెట్టడం ద్వారా తమ దేశభక్తిని వ్యక్తం చేసిన తరానికి చెందిన విద్యావంతులు నా జననీజనకులు. ఇక్కడ వారి గురించి నేను రాస్తున్న ఉదాత్త విషయాలను పాఠకులు తమకు సంబంధ బాంధవ్యాలు ఉన్న వ్యక్తుల%–% తల్లిదండ్రులు, పినతండ్రులు, మేనమామలు, మేనత్తలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు%–% జీవిత విశేషాలలోను గుర్తించగలరు.

మా నాన్న సుబ్రమణియం రామదాస్ గుహ 1924లో ఊటీలో జన్మించారు. ఇరవైమూడు సంవత్సరాల తరువాత ఆయన తన కన్న ఊరును సందర్శించినప్పుడు అక్కడ పరిచయమైన విశాలాక్షి నారాయణమూర్తి అనే ఒక యువతితో ప్రేమలో పడ్డారు. రామదాస్ గుహ ఆ కాలంలో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో పిహెచ్.డి తుదిదశలో ఉన్నారు. ప్రముఖ భౌతికశాస్త్రవేత్త జి.ఎన్.రామచంద్రన్ ఆయన సహచర పరిశోధక విద్యార్థులలో ఒకరు. ఆయన కోరుకుంటే బ్రిటిష్, యూరోపియన్ లేదా అమెరికా విశ్వవిద్యాలయాలలో ఎక్కడైనా పోస్ట్ డాక్టొరల్ స్కాలర్‌షిప్ తప్పక లభించి ఉండేది. అయితే ఆయన హృదయం అంతా ఊటీలో మొసులెత్తిన ప్రేమతో నిండిపోయి ఉంది. ఆ భావోద్వేగం ఆయనను ప్రతిష్ఠాత్మక విదేశీ విశ్వవిద్యాలయంలో పరిశోధనకు కాకుండా డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎఫ్ఆర్ఐ)లో కొలువుకు నడిపించింది. విశాలాక్షి తండ్రి ఆ సంస్థలో ఉద్యోగి. మా నాన్న 1948లో ఎఫ్ఆర్ఐలో చేరారు. మూడు సంవత్సరాల అనంతరం మా అమ్మను వివాహం చేసుకున్నారు.

మా నాన్న ప్రభుత్వోద్యోగుల కుటుంబానికి చెందినవారు. ఆయన సోదరుడు ఒకరు భారత వాయుసేనలో ఉన్నారు. ఒక సోదరి ఆర్మీ నర్సింగ్ సర్వీస్‌లో ఉన్నారు. ఒక బాబాయి ఆయన మాదిరిగానే శాస్త్రవేత్త. అలాగే బావమరిది కూడా. ప్రజా హితానికి తోడ్పడే పరిశోధనలకు అంకితమైనవారు. మా నాన్నగారు భారత ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన మాటల్లో గౌరవభావం ప్రతిధ్వనిస్తూ ఉండేది. చిత్తశుద్ధి ఉన్న గౌరవమది. ప్రభుత్వ ఆస్తులను ఎటువంటి పరిస్థితులలోను వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోకూడదనేది ఆయన సునిశ్చిత విశ్వాసం. ఆయన తన ఉద్యోగ జీవితమంతా ఈ విశ్వాసానికి కట్టుబడి ఉన్నారు. ఎఫ్ఆర్ఐ కల్పించిన కారు సదుపాయాన్ని ఆయన వాడుకోలేదు. ప్రతి రోజూ సైకిల్‌పైనే ప్రయోగశాలకు వెళ్లి, తిరిగి సైకిల్ మీదే ఇంటికి తిరిగివచ్చేవారు.ప్రభుత్వోద్యోగ విధులను నిబద్ధతతో నిజాయితీగా నిర్వర్తించే మా నాన్న, సామాజిక సంకుచితత్వాలను నిరసించేవారు. ఆ కాలంలో ఇతర ప్రభుత్వ పరిశోధనా సంస్థలలో వలే ఎఫ్ఆర్ఐలో కూడా శాస్త్రవేత్తల విభాగంలో బ్రాహ్మణుల ప్రాబల్యముండేది. వారి కుమారులు తమ వంశావళి గురించి ఘనంగా చాటుకునేవారు. తాము, తమ తండ్రులు ఏటా తమ యజ్ఞోపవీతాలను ఎలా మార్చుకునేది సగర్వంగా చెబుతుండేవారు. మా నాన్నగారు జంధ్యం ధరించేవారు కాదు. నన్నూ ఆ ఆచారాన్ని పాటించేందుకు ప్రోత్సహించలేదు. కులపరమైన హెచ్చుతగ్గులను ఆయన ఏవగించుకునేవారు. కుటుంబ నేపథ్యమే ఆయనలో ఆ తిరస్కార వైఖరిని సృష్టించింది. ఆయన తండ్రి సోదరుడు ఆర్.గోపాలస్వామి అయ్యర్ (1878%–%1943) సాంఘిక సంస్కర్త. మైసూరు సంస్థానంలో అంటరానితనం అనాచార బాధితులకు ఆ దౌష్ట్యం నుంచి విముక్తి కలిగించేందుకు ఆయన చాలా పాటుపడ్డారు.

%మా అమ్మగారు మరింత సదాచార బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చారు. ఆమె కళాశాల విద్యాభ్యాసం మద్రాసు, ఢిల్లీ నగరాల్లో జరిగింది. డెహ్రాడూన్‌లో సమస్త కుల మతాల వారికి ప్రవేశార్హత ఉన్న ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా వృత్తి జీవితాన్ని ఆరంభించారు. తోటి వ్యక్తి విలువను ఆదాయం, సామాజిక హోదా ప్రాతిపదికన అంచనా వేసేందుకు ఆమె పూర్తి విముఖత చూపేవారు. ఈ కాలమిస్ట్ వలే కాకుండా నా తల్లిదండ్రులు తమ లౌకికవాద విశ్వాసాలను ఎన్నడూ బహిరంగంగా చాటేవారు కాదు. అవి వారి ప్రవర్తనలో సువ్యక్తమవుతుండేవి. డెహ్రాడూన్‌లో వారు అత్యంత సన్నిహితంగా ఉన్న మూడు కుటుంబాలు సిక్కు, కాయస్థ, తమిళ్ క్రైస్తవులవి. సంపన్న బ్రాహ్మణ కుటుంబాలు వంట మనిషిని నియమించుకునేవారు. తాము తీసుకునే ఆహారం శుచిగా, శుద్ధంగా ఉండాలనే భావనతో తమ శాఖకు చెందిన పురుషుడిని మాత్రమే వంటవాడుగా ఏర్పాటు చేసుకునేవారు. వంట మనిషిని పెట్టుకునే తాహతు ఉన్న నా తల్లిదండ్రులు, నాకు తెలిసిన తరువాత నియమించుకున్న వంటవాళ్లు ఇరువురూ బ్రాహ్మణేతరులే. ఆ ఇరువురూ గఢ్వాల్ హిమాలయ ప్రాంతాలకు చెందినవారు. తదనంతర కాలంలో కుల పట్టింపులను మరింతగా అధిగమించి ఒక ముస్లిమ్‌ను తమ వంటవాడుగా నా తల్లిదండ్రులు నియమించుకున్నారు.మా నాన్నగారి పర్యవేక్షణలో పిహెచ్.డి తీసుకున్నవారిలో మొదటి వ్యక్తి వి.ఎన్.ముఖర్జీ. ఆగ్రా విశ్వవిద్యాలయం ముఖర్జీకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేసేందుకు అంగీకరించిందని తెలియగానే ఆయనను మరుసటి ఉదయం ఇంటికి రమ్మని మా నాన్న ఆహ్వానించారు. ముఖర్జీ మా ఇంటికి వచ్చి కాలింగ్ బెల్ నొక్కగానే నా సోదరి వాణి, నేనూ (అప్పటికి మా వయసు వరుసగా పన్నెండు, పది సంవత్సరాలు) తలుపులు తెరిచి మా నాన్నగారు పురిగొల్పిన విధంగా 'గుడ్ మార్నింగ్, డాక్టర్ ముఖర్జీ' అని గౌరవపూర్వకంగా స్వాగతం పలికాము. అంతకు ముందురోజు సాయంత్రం వరకు కేవలం 'ముఖర్జీ'గా మాత్రమే ఉన్న వి.ఎన్.ముఖర్జీ మా సంబోధనతో చాలా ఆనందభరితుడు అయ్యారు.

## గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డేకు భారీ స్పందన

మొదటి పేజీ తరువాయి

ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత,వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, ఎఐ, ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్–మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి. సత్యనారాయణ, మాజీ చైర్మన్, మాజీ ఐఎఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, అవికా, కిషోర్ ఉప్పలపాటి,తదితరులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ రోజు కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు,1000 ప్రజలు పాల్గొన్నారు. కారణంగా, ఈ ప్యానెల్ చర్చ మొత్తం సమ్మిట్‌లో అత్యుత్తమమైన, అత్యంత ఇంటరాక్టివ్ మరియు విద్యార్థులకు ఎంతో ప్రేరణ నిచ్చిన సెషన్‌గా నిలిచింది.

## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13న రాత్రి 7గంటలకు ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2500 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ మ్యాచ్‌కు టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలని సూచించారు. 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

13వ తేదీ సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో, తర్వాత ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో పాల్గొంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఖరారయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేయనున్నారు.

## గోవిందరావు పేట సర్పంచ్‌గా శ్రీలత ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

ఏటూరు నాగారం సర్పంచ్‌గా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు సతీమణి శ్రీలత పోటీచేశారు. ఆమె 3230 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మొత్తం 8,333 ఓట్లు పోలవ్వగా బీఆర్ఎస్‌కు 5,520, కాంగ్రెస్ అభ్యర్థికి 2,330, బీజేపీ అభ్యర్థికి 64 ఓట్లు వచ్చాయి. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటింది. ములుగు జిల్లాలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అయిన ఏటూరు నాగారం సర్పంచ్ స్థానాన్ని మంత్రి సీతక్క సవాల్‌గా స్వీకరించినప్పటికీ ఓటమి తప్పలేదు.

## పార్టీ నుంచి వెళ్లగొట్టారు..

### ఇంకా కళ్లు చల్లబడలేదా?: కవిత

మొదటి పేజీ తరువాయి

జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.

క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తా

"కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది? సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు.

దేవుడి దయతో సీఎం అవుతా..

పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను" అని కవిత వ్యాఖ్యానించారు.

## వెలిగొండ ప్రాజెక్టులో జగన్ మోసం

### తెలియాలనే రైతులతో కలిసి సమీక్ష: నిమ్మల

మొదటి పేజీ తరువాయి

టన్నెల్‌లో 18 కి.మీ ప్రయాణించి క్లిష్టమైన లైనింగ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు."వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు, దగా, మోసం, జిల్లా రైతులకు తెలియాలనే.. రైతులతో కలసి సమీక్ష నిర్వహించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్‌లో 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు, 18 నెలల్లోనే టన్నెల్‌లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్య పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. ఫీడర్ కెనాల్‌లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా.. ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేశాం. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.456 కోట్లతో టెండర్లు పూర్తి చేశాం. ఈ డిసెంబర్‌లోనే పనులు మొదలు పెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. తీగలేరు కెనాల్‌కు సంబంధించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నాం.

## చైనా వృత్తి నిపుణులకు గేట్లు బార్లా..

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని ఆ సందర్భంగా ఇద్దరు నేతలు పిలుపునిచ్చారు. సరిహద్దు వివాదాలు పక్కనపెట్టి అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా అడుగు పడింది. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత చైనీయులకు ఇచ్చే వీసాలపై కఠిన ఆంక్షలు విధించింది. బిజినెస్ వీసాల పరిశీలనను తీవ్రతరం చేసింది. వీసాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అయ్యాయని సదరు అధికారులు పేర్కొన్నారు.

## నిరాహార దీక్ష

## చేపట్టనున్న అన్నాహజారే

మొదటి పేజీ తరువాయి

పుణె: మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరు కు నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని (%చీశీఅ ×ఎజూశ్రీవఎవత్‌ఙఅశీఅ నాట నాశీఝఎబన్ఝు ాూఞ%) అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.

## అందరినీ చంద్రుడిపైకి తరలించాలా..?

మొదటి పేజీ తరువాయి

జపాన్‌లో ఇటీవల సంభవించిన భూకంపం గురించి ప్రస్తావించారు.
అత్యున్నత న్యాయస్థానం ఈ అభ్యర్థనను తిరస్కరిస్తూ.."అయితే ప్రతి ఒక్కరినీ చంద్రుడి మీదకు తరలించాలా..? మన దేశ పరిస్థితులను జపాన్‌తో పోల్చాలంటే మనం ఇక్కడకు అగ్నిపర్వతాలను తీసుకురావాలి. తర్వాత పోల్చాలి. నష్టాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోమని అధికారులను ప్రభుత్వం ఆదేశిస్తుంది. అది కోర్టు పనికాదు" అని పిటిషన్‌ను తోసిపుచ్చింది

## విజన్‌తో ముందుకెళ్తున్నాం..

## అద్భుతాలు సాధిస్తున్నాం

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు
అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

## డబుల్ ఇంజన్‌తో

## రాష్ట్రంలో అభివృది

మొదటి పేజీ తరువాయి

ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెటెడ్‌కు శంకుస్థాపనలు చేశారు.

# ఖాదర్ పేటను ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తా

**– ఆదరించి గెలిపిస్తే రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం**

**– స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా, కూస సరిత సుదర్శన్..**

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిది:** చెనరావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ ప్రజలకు ఓటర్ మహాశయా దేవుళ్ళందరికీ పేరు పేరునా శిరస్సు వంచి నమస్కరీస్తూ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కూస సరిత సుదర్శన్.. గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని గ్రామ ప్రజల ఆశీర్వాదం కోరుతూ.. పెద్ద మనసుతో ఆలోచన చేయండి.గ్రామ సమస్యలు తెలిసిన వ్యక్తినీ గ్రామాభివృద్ధి ప్రగతి బాటలో నడిపించే సత్తా గల పాత్రికేయులుగా,పాలకులను ప్రశ్నించాడానికి సిద్ధమయ్యాను, సర్పంచ్ అంటే ఏమిటి? గ్రామాభివృద్ధిపై నిధులు, విధులు,బాధ్యతలు అనే అంశాలపై పట్టున్న వ్యక్తిగా రాజకీయ పరిశోధన అనుభవంతో చెపుతున్నా మాది మూడు తరాల కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎన్నో ఎన్నో సామాజిక సేవలు చేశాం.ఒడిదుడుకులను కష్టనష్టాలను ఎదుర్కొని ఇప్పుడు అధైర్య పడకుండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డాం.గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు మమ్ములను మోసం చేశారు.ఇప్పుడు వారు మద్యం డబ్బు సంచులతో మమ్ములను నన్ను ఒక చదువు చెప్పిన గురువును విద్యార్థులను ఓడించాలనే ఎత్తుగడలతో గ్రామాన్ని మాయ మాటలతో లూటి చేయడానికి మంద గుంపులతో వస్తున్నారు నమ్మకండి.నేను వారికి రాజకీయ బిక్ష వెన్నెతో పెట్టి ఓనమాలు నేర్పిన,మనము అక్షర దివిటిలం, ప్రజాస్వామ్య వారదులం.. జాగ్రత్తగా ప్రజలు ఏకమై ఒక్క తాటిపై నిలబడి మీ అమూల్యమైన ఓటు క్రికెట్ బ్యాట్ గుర్తు ఒక్క దెబ్బతో 700 వందల మెజారిటీ తీర్పు ఇచ్చి ప్రజలందరూ నన్ను గెలిపించి,నమ్ముకున్న సిద్ధాంతంలో గ్రామాన్ని ముందు వరుసలో నిలబెట్టి విజయ తీరాలకు తీసుకెళ్లాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూస సరిత సుదర్శన్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఊరు బాగు కోసం ప్రగతి బాటలో నడిపించడానికి మార్పు తీసుకురావడానికి వజ్రాయుద%శీ% లాంటి ఓటు బ్యాటు గుర్తు గ్రామాభివృద్ధికి మలుపు ప్రజలు ఆలోచన చేయాలి.గత రాజకీయ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోటీలోకి గ్రామాభివృద్ధియే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా,ఆశయంతో మీ ముందుకొస్తున్న మనసున్న ప్రజానాయకునికి ప్రజలు మనసుపెట్టి ఒక్కసారి అవకాశం ఇవ్వండి..ఆదరించి ఆశీర్వదించండి..గ్రామాభివృద్ధి మాతోనే సాధ్యం.మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటాము. మీ సమస్యలే మా కుటుంబ సమస్యలుగా బావించి,ఖాదర్ పేటను ఆదర్శ గ్రామపంచాయితీగా తీర్చిదిద్దడం మా సంకల్పం.కర్తవ్య కటోరదీక్షతో మన గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామనీ,గ్రామ ప్రజలు ఘన విజయం సాధించి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

### గ్రామాభివృద్ధికి మేమిచ్చే హామీలు

1) గ్రామంలోని శ్రీ రాముల వారి ఆలయ నిర్మాణం గజస్తంభం ఏర్పాటు.
2) గ్రామపంచాయతీ కొత్త భవన నిర్మాణం.
3) ప్రతి వాడలో సిసి రోడ్ల నిర్మాణం.
4) గ్రామ పోచమ్మ గుడి చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం.
5) కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరన్న గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం.
6) వ్యవసాయ పంట పొలాల రైతుల భూములకు వెళ్లే నక్షబాటల రోడ్డు నిర్మాణం.
7) విద్యార్థుల కోసం గ్రంథాలయం ఏర్పాటు.
8) గ్రామంలో ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు జాబుమేళ ద్వారా ఉపాధి కల్పన.
9) సైడ్ డ్రైనేజీ మురికి కాలువల నిర్మాణం.
10) హరితహారం లో ప్రజలకు ఫలములు అందించే రహదారుల వెంట చెట్ల పెంపకం.
11) గ్రామంలో విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు ప్రతి మూడు బాటల వద్ద సోలార్ లైట్ల ఏర్పాటు.
12) కూస కొమురయ్య పటేల్, కూస మాధవి జ్ఞాపకార్థం. నర్సంపేట నెక్కొండ ఆర్ అండ్ బి రోడ్డు రెండు దిక్కుల ప్రయాణికులకు బస్టాండ్ల నిర్మాణం.
13) శివారు గ్రామంలో అన్యాక్రాంతమైన 50 ఎకరాల ప్రభుత్వ భూమి పేదలకు పంచి సాగులోకి తేవడం.
14) గ్రామానికి వచ్చేకెనాల్ కాల్వ ద్వారా పేరుకుపోయిన చెత్తాచెదారం పిచ్చి చెట్లు తొలగించి పునరుద్ధరణ పనులు చేసి రైతుల పంట సాగు భూములకు నీటిని మళ్లింపు.
15) గ్రామ ప్రజల శుభకార్యాలకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం.
16) నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు ఆడ పిల్లలు పుడితే పదివేల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్. ఇంకా మరెన్నో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు శ్యాయశక్తుల కృషి చేసి అందిస్తాం.తమకు కేటాయించిన బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను కోరారు.

# ధర్మారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానస రాంబాబు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు.

**తెలుగు వెలుగు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం డిసెంబర్ 12**

స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి మానస రాంబాబుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ సహకారంతోనే ధర్మారం గ్రామం అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు వాళ్ళ జేబులు నింపుకున్నారే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అని ఎద్దేవా చేశారు

మళ్లీ ధర్మారం గ్రామం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానస రాంబాబు గారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి కోరారు అనంతరం మంథని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓట్లు వేసి ప్రజలు అగమయిండ్లు మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ 24 నెలల్లో 24 పైసాల పని కూడా చేయలేదు. ఓట్ల కోసం చీరాల



పంపిణీ చేసినారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు గా మరీనా పోలీస్ స్టేషన్లు, కాంగ్రెస్ నాయకులు చెప్తానే దరఖాస్తు తీసుకుంట్టునరు అని తెలియజేశారు ధర్మారం అభివృద్ధి జరగాలంటే బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానస రాంబాబు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యం

**– ఎమ్మెల్యే రేవూరి తోనే పరకాల అభివృద్ధి**

**– పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

**తెలుగు వెలుగు/ఆత్మకూర్**

గ్రామ పంచాయితీలు ఆదర్శంగా అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ సర్పంచులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శు క్రవారం గాంధీభవన్లో విలేకరుల సమావేశంలో యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికార పార్టీ అభ్యర్థులను భారీ



మెజార్టీతో గెలిపించుకుంటేనే రాష్ట్ర నిధులు,ఎమ్మెల్యే కోట నిధులు పుష్కలంగా వస్తాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు.యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లి ఓట్లను అడగాలని పిలుపునిచ్చారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తోనే నియోజకవర్గంలోని గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి జరుగుతాయని అన్నారు.అలాగే చదువుకున్న యువతి యువకులకు ఉపాధి శిక్షణతో పాటు ఉద్యోగాలు కల్పించే విధంగా భరోసానిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని కొనియాడారు.టిఆర్ఎస్ గత పది సంవత్సరాల్లో జరిగిన దోపిడీని దౌర్జన్యాలను ప్రజలకు తెలియజేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేస్తే బూడిదలో పోసిన పన్నీరుల మిగిలిపోతాయి అన్నారు.పరకాల నియోజకవర్గ ప్రజలు,యువకులు, మేధావులు,ఉద్యోగులు ఒకసారి ఆలోచించి అధికార పార్టీ కాంగ్రెస్ సర్పంచిని గెలిపించుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాలు కళకళలాడుతాయన్నారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**తెలుగు వెలుగు పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం డిసెంబర్ 12**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నందిమేడారం, కొత్తూరు, బంజేరు పల్లె తండా గ్రామాలలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. గ్రామాల్లో జరిగిన ప్రచార సమావేశాల్లో మాట్లాడిన మంత్రి, లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు వేగవంతమైందని మంత్రి అడ్లూరి గుర్తుకుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు రైతుబంధు రైతు భీమా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూర్లు వంటి పథకాల వల్ల ప్రతి కుటుంబం లబ్ధి పొందుతోందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ధర్మారం మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజలు అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించడం అవసరమని చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు , సర్పంచ్ అభ్యర్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో మోకాలు శాస్త్ర చికిత్స చేసుకున్న తల్లి వద్ద ఆశీర్వాదం తీసుకున్న ఇండిపెండెంట్ ఖాదర్ పేట సర్పంచ్ అభ్యర్థి కూస సరిత సుదర్శన్.

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ సర్పంచిగా ఇండిపెండెంట్గా ఎన్నికల బరిలో నిలబడిన కూస సరిత సుదర్శన్ లు ఈరోజు అనగా శుక్రవారం నాడు ఎంజీఎం ఆస్పత్రిలో మోకాలు శాస్త్ర చికిత్స చేసుకొని ఉన్న తన తల్లి వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తన తల్లి మాట్లాడుతూ మూడు తరాల నుండి మనం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఉన్నాం!..అయినా కాంగ్రెస్ పెద్దలు మనకు సీటు ఇవ్వకపోవడం దురదృష్టకరం! మనకున్న పలుకుబడితో నీవు ఇండిపెండెంట్ సర్పంచ్ గా ఎన్నిక కావడం ఖాయమని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అభ్యర్థి అయినా కూస సరిత సుదర్శన్ లు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో పలువురు నీ గెలుపు ఖాయమని చెప్తున్నారు

# ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి ఆధార్ పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ గౌడ్

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 12**

భద్రాద్రి కొత్తగూడెం /అశ్వరావుపేట ఈనెల 14 ,17వ తేదీలలో జరుగుతున్న అశ్వరావుపేట నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల్లో ఆధార్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అశ్వరావుపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆధార్ పార్టీ ప్రతి గ్రామంలో సంపూర్ణ విద్య వైద్య ప్రతి ఇంటికి త్రాగునీరు రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు విద్యావంతుల అవ్వాలని ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించే విధంగా ప్రతి ఇంటికి త్రాగునీరు ఇచ్చే విధంగా కృషి చేస్తామని అభ్యర్థుల ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఉచిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలి: న్యాయమూర్తి వంశీకృష్ణ

**– ఎంపిక చేసిన ఆసుపత్రిలో రూ.5 లక్షల వైద్య సహాయం: సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**






ప్రభుత్వం ప్రజల కోసం ఉచితంగా అందజేస్తున్న సేవలను అందరు వినియోగించుకోవాలని అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ చైర్మన్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో అనపర్తి కోర్టు ఆవరణలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి వంశీకృష్ణ, అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడి రామ గుర్రెడి మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజల కోసం అనేక వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ.5 లక్షల వరకు వైద్య సహాయం అందుతుందని వివరించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా ప్రారంభించిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రామ గుర్రెడ్డి కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడపాటి రవి షణ్ముఖ రెడ్డి, డాక్టర్ శారద ప్రసూన, సెక్రటరీ రమణమూర్తి, బార్ అసోసియేషన్ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ఊరంటే నాకు ప్రాణం నా గ్రామ ప్రజలే నా బలం"

**– బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి దుగ్గేలా కుమారస్వామి**

**తెలుగు వెలుగు: వరికోల్** వరికోల్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేసిన బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుగ్గేలా కుమారస్వామి ప్రజల్లో మంచి ఉత్సాహాన్ని నింపుతున్నారు. ప్రచారంలో మాట్లాడిన ఆయన, "కత్తెర గుర్తుకే ఓటు వేసి నన్ను గెలిపించండి. మీ అందరి అండదండలతో గ్రామానికి నేను సైనికుడిగా పనిచేస్తాను" అని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామానికి అనేక పథకాలు వచ్చిన సంగతి గుర్తుచేసిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాభివృద్ధి నిలిచిపోయిందని, మళ్లీ బీఆర్ఎస్ కు అవకాశం ఇస్తే సమగ్ర అభివృద్ధిని సాధిస్తానని అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మీ బీసీ బిడ్డగా వస్తున్న.. ఆదరించి ఆశీర్వదించండి

» ఆరేపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ అభ్యర్థి హిమబిందు - తెలంగాణ కొమురయ్య
» 'ఉంగరం" గుర్తుకు ఓటెయ్యాలని సర్పంచ్ అభ్యర్థి హిమబిందు-తెలంగాణ కొమురయ్య ఆరేపల్లి గ్రామస్తులకు విజ్ఞప్తి





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
ఆరేపల్లి గ్రామం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దామర కొండ హిమబిందు తెలంగాణ కొమురయ్య గా మీ ముందుకు వచ్చానని, బీసీ బిడ్డను తనను గెలిపిస్తే.. నిజాయితీగా పని చేస్తానని, ఆరేపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఓటర్ మహాశయులను కోరారు. శుక్రవారం శాయంపేట మండలంలోని అరె పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామర కొండ హిమబిందు కొమురయ్య నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరిస్తూ.. గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ.. ప్రచారంలో ముందుకు సాగారు. తెలంగాణ మాట్లాడుతూ.. ఆరేపల్లి గ్రామంలో ఇంటింటికి డోరు పోస్టర్ తోని ఇంటింటికి ప్రజలతోనే రైతులతోని కూలీలతోని ప్రచారం చేయడం జరిగినది గ్రామ ప్రజలు మహిళలు పురుషులు ప్రచారంలో పాల్గొని గెలుపు కోసం ఆశీర్వదించినారు 25 సంవత్సరాల నుండి రాజకీయంలో పార్టీలలో ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తూ.. సేవ చేస్తున్నానని, రైతుల గురించి పత్తికి గిట్టుబాటు ధర గురించి పోరాటం చేసి ప్రభుత్వాన్ని నిలదీసి పత్తికి మద్దతు ధర రూ. 6000 తెప్పించినాను, అంతకుముందు రూ. 3 వేలకు పత్తి కొనకపోతే గత ప్రభుత్వాన్ని నిలదీసి జైలుకుపోయి రైతుల పక్షాన పోరాటం చేసి మద్దతు ధర తెప్పియడంలో ఎనలేని కృషి చేశానన్నారు. అంతకముందు 15 సంవత్సరాల ముందు పత్తి పంటకు మొక్కజొన్నకు పంటలు నష్టపోతే రైతుల పక్షాన పోరాటం చేసి ప్రభుత్వంపై పోరాటం చేసి రైతులకు నష్టపరిహారం ఇప్పించినని, తెలంగాణ ఉద్యమ కోశానికి కేసులపాలై జైలుకుపోయి తెలంగాణ రాష్ట్రాన్ని తెప్పించినాము తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంకు రావాలని, 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వీహెచ్ హనుమంతరావు డి శ్రీనివాస్ మదియాక్షి గౌడు, మంత్రి పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల రాజయ్య, సర్వే సత్యనారాయణ, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేదాకా వారితో కలిసిన ప్రయాణిస్తూనే ఉన్నానన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ నాయకత్వంలో ఆరేపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా గంగదేవిపల్లిగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నాను.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ సర్పంచి అభ్యర్థిని మంచి నిజాయితీ ప్రజల కోసానికి పనిచేసే నాయకురాలిని గెలిపించండి.. మందుకు, డబ్బుకు లొంగకుండా అమ్ముడు పోకుండా నిజాయితీపరునికి ఆదరించి గెలిపించండి.. అని ముఖ్యమంత్రి చెపుతున్నాడు, అదేవిధంగా నిజాయితీగా పనిచేసే సేవ చేసే నాయకురాలు దామర కొండ హిమబిందు-తెలంగాణ కొమురయ్యను 'ఉంగరం" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడి కళ్ళ రాజేశ్వరరావు, దుర్గుణాల నర్సింగరావు జ్యోతి రమా అరుణ మానస రేణుక పూలక్కా రాజక్క కల్పన తదితరులు పాల్గొన్నారు.

7

## స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆజ్మతుల్లా హుస్సేన్ ను కలిసిన 62, 63 డివిజన్ కార్పొరేటర్లు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా పనిచేస్తున్నారు.. ఆయనను ఫిబ్రవరి 2024లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆజ్మతుల్లా హుస్సేన్ ను హైదరాబాదులో 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ సయ్యద్ రజాలి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీసా విజన్ కన్సల్టెన్సీ పై చేసిన ఆరోపణ పూర్తిగా అవాస్తవం

» వీసా విజన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ రఘువీరారెడ్డి



**తెలుగు వెలుగు హైదరాబాద్, డిసెంబర్ 12:**
వీసా విజన్ కన్సల్టెన్సీ పై చేసిన ఆరోపణలు పూర్తిగా ఆవాసమని, అన్ని నియమ నిబంధనల ప్రకారము విద్యార్థులకు జర్మనీ భాషపై శిక్షణ ఇచ్చామే తప్ప, ఎవరిని మోసం చేయలేదని వీసా విజన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ రఘువీరారెడ్డి పేర్కొన్నారు, ఈ మేరకు తనపై, సంస్థపై వచ్చిన తప్పుడు ఆరోపణలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజా నిజాలను వివరించారు. జర్మనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్లు, తమ సంస్థలో చదివిన విద్యార్థులు చేసిన ఆరోపణలు వట్టి, బూటకమని ఆయన ఆరోపించారు. మా వీసా విజన్ సంస్థ నిరుద్యోగ విద్యార్థులకు 8 నెలల వ్యవధిలో ఏ,1, ఏ2, బి1, బి2, ఇలా నాలుగు దశల్లో జర్మన్ భాష పై వారికి శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. జర్మన్ లో ఉద్యోగాలు ఇప్పించడం విషయం మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మేము కేవలం మంచి నైపుణ్యం గల ఉపాధ్యాయులతో ఈ 15 మంది విద్యార్థులకు మూడు దశల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. చివరి దశలో బి2, శిక్షణ తీసుకోకుండా ఈ విద్యార్థులు అమీర్పేట్ లోని మరో సంస్థలో చేరినట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఆ సంస్థ నిర్వాహకులు చెప్పినట్లుగా విద్యార్థులు తమ సంస్థ పై బురద చల్లడంతోపాటు డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ బెదిరించడంతోపాటు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తమకు చాలా బాధ వేసిందన్నారు. విద్యార్థులు ఈ జర్మన్ భాషలో చేరే ముందు తమ సంస్థ రసీదులో అన్ని చదువుకున్న తర్వాత ఒకసారి ఫీజు చెల్లించిన తర్వాత తిరిగి రిఫండ్ ఉండదని క్లియర్ గా రాసి ఉన్నప్పటికీ విద్యార్థులు తమపై తప్పుడు ఆరోపణ చేశారన్నారు, మా వద్దకు వచ్చిన ఫస్ట్ బ్యాచ్ లోని 15 మంది విద్యార్థులు, కేవలం రూ. 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకే చెల్లించారని, మిగతా డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ వేరే సంస్థలో చేరి, తమ సంస్థ పై, తప్పుడు ఆరోపణలతో బురద చల్లుతున్నారని విమర్శించారు. తమ సంస్థలో విద్యార్థులకు మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇచ్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ జర్మన్ భాష పైన ఇతర సంస్థలు, గంట నుండి రెండు గంటల వరకు క్లాసులు తీసుకుంటారు తప్ప మా సంస్థ మాత్రం ఏకంగా ఐదు గంటల పాటు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు విద్యార్థులు స్వతగా చదువుకునేందుకు వసతి కల్పిస్తున్నామన్నారు, గత రెండు సంవత్సరాలుగా తమ సంస్థ అంచలంచెలుగా ఎదుగుతుందని, తమ ఎదుగుదలను చూసి వేరే సంస్థ, నిర్వాహకులు విద్యార్థులతో, తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాము విద్యార్థులను వీసాల పేరుతో మోసం చేయలేదని, తిరిగి వాళ్ళు వస్తే తప్పకుండా మరో, నాలుగో లెవెల్ లో శిక్షణ ఇచ్చి, వారికి ఉద్యోగాలు కల్పించే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు, ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని డైరెక్టర్ రఘువీరారెడ్డి, తెలిపారు, తమ సంస్థపై ఎన్ని ఆరోపణలు వచ్చినా, ఎంత బురద జల్లినా మొక్కవో నీ ధైర్యంతో ముందుకెళ్తామే తప్ప ఎక్కడ భయపడే ప్రసక్తే లేదన్నారు.

## వరంగల్ డిసిసి అధ్యక్షులు మమ్మద్ అయుబ్ ను ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
ఇటీవల ఏఐసిసి ప్రకటించిన డిసిసి ల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమాతులైన మమ్మద్ అయుబ్ ని, శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో.. 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ-సయ్యద్ రజాలి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశంలో ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు

» తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బి.బాలకిష్టారెడ్డి







**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
దేశంలో ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థాయికి ఎదుగొచ్చని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్టారెడ్డి అన్నారు. శుక్రవారం బర్కత్ పుర లోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి ఫార్మసీ మహిళా కళాశాల 3వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నేడు ఫార్మసీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రావడం జరిగిందని విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలపై దృష్టి కేంద్రీకరిస్తేనే ఫార్మసీపై పట్టు సాధించవచ్చన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే లక్ష్యాన్ని ఎంచుకుని ప్రణాళికా బద్ధంగా కష్టపడి చదివినప్పుడే ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యమవు తుందన్నారు. ఒక ఆలోచన జీవితాన్నే మార్చివేస్తుందని విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తు గురించి ఎంతో ఆలోచించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడితో కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ మాట్లాడుతూ.. భారత దేశం ప్రస్తుతం ఫార్మసీ, డ్రగ్ రంగాలలో ఎంతో ఉన్నత స్థాయిలో ఉందన్నారు. హెల్త్ కేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించాలని, వారికి వచ్చే మంచి ఆలోచనలే వారి జీవితాలను మలుపు తిప్పుతాయని చెప్పారు. మార్కుల కోసం కాకుండా విజ్ఞానం కోసం విద్యాభ్యాసం చేయాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల, విశ్వవిద్యాలయం, దేశ గౌరవాన్ని కాపాడుతామని గ్రాడ్యుయేట్స్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ మహిళా విద్యా సంఘం గౌరవ కార్యదర్శి, కళాశాల కార్యదర్శి ప్రొఫెసర్ కట్టా ముత్యంరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
ఈ నెల 21వ తేదీ ఆదివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం విడుదల చేశారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఈ నెల 21, ఆదివారం రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,.బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ.. సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్న వారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం వరంగల్ ఏ. ఎస్పీ శుభం, ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయాలి

» తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
హైదరాబాద్, డిసెంబర్ 12: ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ విద్యార్థులను కళాశాలకు రప్పించడంలో, చదివించడంలో అధ్యాపకులు బాధ్యతగా పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో జాగృతి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామన్నారు. కాచిగూడ జూనియర్ కళాశాల ఏర్పడి దాదాపు 60 సంవత్సరాలు అయినా చిన్నచిన్న మరమ్మతులు చేశారు తప్ప కళాశాల భవనానికి రంగులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఒకే ప్రాంగణంలో ప్రైమరీ స్కూల్, ప్రైమరీ స్కూల్ బాలికల హాస్టల్, హైస్కూల్ తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుస్తున్నాయని, నూతనంగా భవనాలు నిర్మించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జాగృతి విద్యార్థి విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి కుమార్, విద్యార్థి నేతలు. జాగృతి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 12**
హనుమకొండ జిల్లాల్లోని ఐదు మండలాల్లో ఈ నెల 14న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనుండగా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఆయా మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులు శుక్రవారం ఏర్పాటు చేశారు.
హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ధర్మసాగర్,హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో,ఐనవోలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్



సెంటర్లను అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అందజేసేందుకు టెంట్లు వేసి కౌంటర్లు, ఫర్నిచర్, తాగునీరు, భోజన వసతి, తదితర ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రితో గ్రామ పంచాయతీల వారీగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

## – జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో డిసెంబర్ 14వ తేదీన జరగనున్న రెండవ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండవ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండవ విడతలో భాగంగా డిసెంబర్ 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, డిసెంబర్ 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి

**కరీంనగర్, తెలుగు వెలుగు ప్రతినిధి ,డిసెంబర్ 12:**

**– అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే..**
**తిమ్మాపూర్ లో పాఠశాలల సందర్శన**





ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించేది పాఠశాలలలేనని వారి లక్ష్యసాధనకు చిన్నప్పటినుంచి విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్, ఉన్నత ఉన్నత పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడారు. ఇంగ్లీష్ తెలుగు సబ్జెక్టులను చదివించి వారి నైపుణ్యాన్ని స్వయంగా తెలుసుకున్నారు. తెలుగుతోపాటు ఇంగ్లీషులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మాట్లాడడం నేర్చుకోవాలని విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడల్లోను ముందుండాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని చిన్నారులకు తొలిమెట్టు అంగన్వాడి కేంద్రాలేనని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, బోధన స్థాయి గురించి తెలుసుకొని, ప్రధానోపాధ్యాయులకు అదనపు కలెక్టర్ తగిన సూచనలు చేశారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని పేర్కొన్నారు.

# కంచర్ల రవి గెలుపు అభివృద్ధికి మలుపు

## – దూసుకుపోతున్న కత్తెర



**తెలుగు వెలుగు డిసెంబర్ 12, 2025.**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో 2300 ఓటర్లు ఉండగా అత్యధిక శాతం ఓటర్లు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కంచర్ల రవి అత్యధిక మెజార్టీతో గెలిచే అవకాశం ఉందని, అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో అభివృద్ధికి బాటలు వేస్తాడని అక్కడ రాజకీయ విశ్లేషకులు, ప్రజలు యువతి యువకులు భావిస్తున్నారు.. గతంలో రాజకీయ పార్టీల కతీతంగా ప్రజలకు సేవే దేయంగా ప్రతీ కార్యక్రమంలో ముందుండి కంచర్ల రవి ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యక్రమాలు నిర్వహించారని, ఇల్లంతకుంట గుడి డైరెక్టర్ గా పనిచేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవ చేశాడని అతన్ని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాడని రాచపల్లి గ్రామ ప్రజలు చర్చించుకోవడం తో రాచపల్లి లో రవి గెలుపు ఖాయం అనేది దీనితో కంచర్ల రవి మిత్రులు సంబరమాచర్యంలో మునిగి తేలుతున్నారు డిసెంబర్ 17 న జరిగే ఎన్నికల్లో రవి గెలుపు తధ్యమని అక్కడ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా, ఎస్ అనిత, ప్రోగ్రాం అధికారి డా, సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, డిసెంబర్ 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎఐ కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సంవత్సరాల పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్ఐవి ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డిపిఓ ప్రశాంతి లు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి





**కరీంనగర్, తెలుగు వెలుగు రిపోర్టర్ డిసెంబర్ 12:**

కరీంనగర్ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు.

శుక్రవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# ఫర్టిలైజర్ సమస్యలు, యూరియా సరఫరాపై కేంద్రాన్ని మరోసారి అప్రమత్తం చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ సమస్యలపై కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే సాగు సీజన్ కోసం అవసరమైన యూరియా కేటాయింపు, రవాణా సరఫరా అంశాలపై శుక్రవారం కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖకు మరోసారి లేఖ రాసినట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొన్న ఎరువుల కొరత, సరఫరా లోపాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ (ఆర్ఎఫ్ సిఎల్) పునరుద్ధరణలో కాకా వెంకటస్వామి, డాక్టర్ వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషించిన విషయాన్ని మరోసారి గుర్తుచేశారు. అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ తో నేరుగా మాట్లాడి, సుమారు 10 వేల కోట్లు రుణమాఫీ చేయించుకోవడం ద్వారా ఈ ప్రాజెక్టు తిరిగి ఆపరేషన్ దిశగా సాగిందని తెలిపారు. కర్మాగారం పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరానికి 13 లక్షల టన్నులు యూరియా ఉత్పత్తి చేయాల్సిన ఈ ప్లాంట్ కేవలం 9 లక్షల టన్నుల వరకు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నదని, ఇది వ్యవస్థాపక లోపం, యాజమాన్యం నిర్లక్ష్యానికి ఉదాహరణ అని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఆర్ఎఫ్ సిఎల్ మేనేజ్మెంట్తో స్పష్టమైన చర్చలు జరిగినట్టు తెలిపారు. అదేవిధంగా, రామగుండం వంటి భారీ పారిశ్రామిక కేంద్రం ఉన్నప్పటికీ ఆ సంస్థ హెడ్ ఆఫీస్ నోయిడాలో ఉండటం అన్యాయం అని, దానిని రామగుండానికి మార్చాలని ఇప్పటికే పలు లేఖలు రాసి డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై కూడా కేంద్ర ఎరువుల మంత్రికి ప్రశ్నలు లేవనెత్తినట్లు వివరించారు. కర్మాగారం తరచూ షట్డౌన్లు, రిపేర్లు, సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటుండటం వల్ల ఉత్పత్తి తగ్గిపోవడం, ఉద్యోగావకాశాలు ప్రభావితమవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి కర్మాగారం నిరంతరం సాఫీగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు. ఆర్ఎఫ్ సిఎల్ పూర్తిస్థాయి విజయమే తెలంగాణ రైతులకు స్థిరమైన యూరియా సరఫరాకు మార్గం. కర్మాగారం బలోపేతం అయితేనే రైతుల కష్టాలు తగ్గుతాయని తెలిపారు.

# పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**మందమర్రి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

జిల్లాలోని మందమర్రి మండలంలో మూడో విడత రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు– 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లు తెలిపారు. మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, జోనల్ అధికారులు, స్టేజ్ 2 అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొనగా, పోలింగ్ సిబ్బందికి కొండా హరిప్రసాద్, కృష్ణ లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొక్కల గుట్ట గ్రామ సర్పంచ్ గా గజ్జి మల్లయ్య ను గెలిపించండి



**మందమర్రి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

జిల్లాలోని మందమర్రి మండలం బొక్కల గుట్ట గ్రామ సర్పంచ్ గా బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) బలపరుస్తున్న గజ్జి మల్లయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ జోనల్ ఇంచార్జ్ కాదాసీ రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు కోరారు. శుక్రవారం వారు గ్రామంలో మల్లయ్య కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్లయ్యకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. బిఎస్పి సర్పంచ్ అభ్యర్థి గజ్జి మల్లయ్య పై మానసికంగా, భౌతికంగా దాడి జరిగే అవకాశం ఉందని సందేహం వ్యక్తం చేశారు. అతనికి ఏమి జరిగినా అధికార పార్టీ నేతలే బాధ్యత వహించాలన్నారు. మల్లయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే, ఊరి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇంచార్జ్ లు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని బ్యాంకుల్లో ఒకే ఛార్జీల విధానం!

## – ఆర్‌బీఐ సంప్రదింపులు



**తెలుగు వెలుగు న్యూఢిల్లీ ప్రతినిధి, డిసెంబర్ 12, 2025.**
త్వరలో అన్ని బ్యాంకుల్లో ఒకే ఛార్జీల విధానం రానుంది. ఇందుకోసం బ్యాంకుల యాజమాన్యాలతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) చర్చలు జరుపుతోంది.
రుణ ప్రాసెసింగ్ ఫీజులు సవివరంగా..: అన్ని బ్యాంకుల్లో సేవల ఛార్జీలను ప్రామాణీకరిస్తారని ఒక బ్యాంకు సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపినట్లు ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. రుణ ప్రాసెసింగ్ ఫీజులకు సంబంధించి సవివరమైన బ్రేక్–అప్‌నూ అందించాల్సి ఉంటుంది. రుణ దరఖాస్తు అందజేసినప్పటి నుంచి, రుణం మంజూరు/తిరస్కరణ అయ్యేవరకు ఈ వివరాలు ఇవ్వాలి. 'ఖాతాలో కనీస సగటు నిల్వ లేకపోతే' విధించే ఛార్జీలను చాలా వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు తొలగించాయి. ఇపుడు ఫీజుల విషయంలో హేతుబద్ధీకరణను తీసుకురానున్నారని తెలుస్తోంది. వినియోగదారు ఖాతా ఉన్న బ్యాంకు శాఖతో పాటు, ఇతర శాఖల్లోనూ ఒకేరీతిలో సేవలు అందించేలా చూడాలని బ్యాంకులను ఆర్‌బీఐ కోరినట్లు సమాచారం.
వెసులుబాటు కోరతాయా?: ఈ విషయమై గత నెలలో ఆర్‌బీఐ చేసిన సూచనలను బ్యాంకులు అంతర్గతంగా పరిశీలిస్తున్నాయని మరో ఎగ్జిక్యూటివ్ తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకులు తమలో తాము చర్చించుకుని, తమ స్పందన తెలియజేయనున్నాయి. ఖాతా రకాన్ని బట్టి, సేవల ఛార్జీలను రూపొందించేందుకు బ్యాంకులకు వెసులుబాటు ఉండాలని అవి భావిస్తున్నాయి.

# జన్మనివ్వడం కోసం అమెరికాకు ..

## ఆ దరఖాస్తులు తిరస్కరిస్తాం - అమెరికా ఎంబసీ

**తెలుగు వెలుగు ఇంటర్నెట్ డెస్క్, డిసెంబర్ 12, 2025.**
అమెరికా వలస విధానాన్ని కఠినతరం చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. ఇతర వీసాలతోపాటు పర్యటక వీసా జారీ విషయంలోనూ అనేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ క్రమంలో పుట్టబోయే చిన్నారికి పౌరసత్వం అనేది అమెరికా పర్యటన ఉద్దేశమని తాము భావిస్తే..



అటువంటి దరఖాస్తులను తిరస్కరిస్తామని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో అలర్ట్ జారీ చేసింది. "పుట్టబోయే చిన్నారులకు అమెరికా పౌరసత్వం పొందడం పర్యాటకుల ప్రధాన ఉద్దేశంగా తాము భావిస్తే.. అటువంటి వారి వీసా దరఖాస్తులను తిరస్కరిస్తాం. ఇటువంటి వాటిని అనుమతించం" అని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. మరోవైపు తమ దేశంలోకి వచ్చే పర్యాటకుల్లో కొందరు దరఖాస్తు సమయంలో తప్పనిసరిగా తమ సోషల్ మీడియా హిస్టరీని అందించడాన్ని తప్పనిసరి చేసే యోచనలో ట్రంప్ సర్కార్ ఉన్న విషయం తెలిసిందే.

# జూలపల్లి సర్పంచ్ గా దాసరి వనిత సాయి కుమార్...

## -సర్పంచ్ గా భారీ మెజార్టీ 406 ఓట్లతో గెలుపు..
## -గతంలో ఉపసర్పంచిగా పనిచేసిన అనుభవం

**కమాన్ పూర్, డిసెంబర్ 12 తెలుగు వెలుగు :**
జూలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దాసరి వనిత సాయి కుమార్ 406 ఓట్ల భారీమెజార్టీతో గెలుపొందారు. గతంలో సాయి కుమార్ ఉపసర్పంచ్ గా పనిచేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ తన గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనమీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు




తెలియజేశారు. గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి ఒక సేవకుడిలా పనిచేస్తానన్నారు. ప్రజలు నాపైన నమ్మకం పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.

# వెంకటాపూర్ సర్పంచ్ గా కొట్టే సంపత్ ను గెలిపించండి

**మందమర్రి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**
మండలంలోని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొట్టే సంపత్ ను గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ కోరారు. శుక్రవారం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ,



కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న కొట్టే సంపత్ ను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలు ఖచ్చితంగా ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గెలిచినప్పటి నుండి వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి కొట్టే సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరువట్ల శ్రీనివాస్, మరాటీ శంకర్, రాంటెంకీ దుర్గమ్మ, జాడి పోచయ్య, పాయిరాల శ్రీనివాస్, అరుణ్, కుమ్మరి తిరుపతి, గుమ్మడి లింగయ్య, తిరుపతి, రాజేందర్, సంతోష్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు



– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**
ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నక్సలైట్ నాయకుడు హిడ్మాను ప్రశంసిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసినందుకు గుజరాత్ ఆదివాసీ అరెస్టు

సీనియర్ నక్సల్ కమాండర్ మాడ్వి హిడ్మాను ప్రశంసింస్తూ ఇన్స్టాగ్రామ్ రీల్సు పోస్ట్ చేసినందుకు గుజరాత్ లోని చోటాడేపూర్ జిల్లాకు చెందిన పరేష్ రథ్వా అనే ఒక ఆదివాసీని దేశ సార్వభౌమత్వాన్ని ప్రమాదాన్ని కలిగించడం, ప్రజా సామరస్యాన్ని దెబ్బతీయడం వంటి నేరారోపణలు చేస్తూ పోలీసులు అరెస్టు చేశారు.



కవాంత్ తాలూకాకు చెందిన 31 ఏళ్ల పరేష్ రథ్వా పైన కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసుల నేతృత్వంలో జరిగిన ఎన్కౌంటర్లో హిడ్మా హత్య జరిగిన దాదాపు నెల రోజుల తర్వాత ఈ రీల్ అప్‌లోడ్ అయిందని పోలీసు అధికారులు తెలిపారు. రథ్వా పోస్ట్‌లో హిడ్మాను ఒక "స్వేచ్ఛా పోరాట యోధునిగా" వర్ణించడం చట్ట అమలు సంస్థల దృష్టిని ఆకర్షించింది.
రథ్వా ఆన్ లైన్ కార్యాచరణను కొంతకాలంగా ఛోటౌదేపుర్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఒజి) పర్యవేక్షిస్తోందని అధికారులు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, వాట్సాప్, స్నాప్‌చాట్ వంటి వేదికలలో సోషల్ మీడియా ప్రొఫైల్‌లను స్కాన్ చేస్తున్నప్పుడు, ఎస్ఒజి సిబ్బంది మంగళవారం వివాదాస్పద రీల్ ను చూశారని ఆరోపించారు. వారి నివేదిక ఆధారంగా కవాంత్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, రత్వాను బుధవారం అరెస్టు చేశారు.
ఈ రీల్ లోని విషయాలు తీవ్రమైన పరిణామాలకు దారితీస్తాయని ఛోటౌదేపూర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఇమ్తియాజ్ షేఖ్ విలేకరులతో అన్నారు. ఈ వీడియోలో పరేష్ రత్వా హిడ్మాను స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రశంసించి, ఆదివాసీ సమాజాలను నక్సలిజంతో అనుసంధానిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి అంశం దేశ సార్వభౌమత్వానికి, ఐక్యతకు సవాలు విసురుతోందని, అంతర్గత భద్రతకు ముప్పు కలిగిస్తోందని షేఖ్ అన్నారు. దేశంలోని వివిధ వర్గాల మధ్య విభేదాలను రేకెత్తించే విధంగా ఈ పోస్టును రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ఎస్ఒజి %బూా+% ఇన్స్పెక్టర్ ఒక కేసును నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేశామని, తదుపరి విచారణ జరుగుతోందన్నారు.
సోషల్ మీడియాలో కనిపించే ఒత్తిడి, ప్రలోభాలకు సంబంధించి ఆదివాసీ యువతకు షేక్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "'లైక్స్', 'ఫాలోవర్స్' ఆకర్షణ ద్వారా యువత మోసపోవద్దని నేను వారికి గుర్తు చేయాలనుకుంటున్నాను. ధృవీకరించని లేదా సంచలనాత్మక కంఅంశాల్ని పోస్ట్ చేయడం వల్ల నేరస్తులుగా పరిగణించవచ్చు. ఆన్‌లైన్‌లో సమాచారాన్ని పంచుకునే ముందు ఎల్లప్పుడూ దాని విశ్వసనీయతను తనిఖీ చేయండి, లేదంటే మీరు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోవచ్చు" అని ఆయన హెచ్చరించారు.
భారతీయ న్యాయా సంహిత (బిఎన్ఎస్) లోని అనేక సెక్షన్లను ఎఫ్ఐఆర్ ఉటంకిస్తోంది. వీటిలో– సెక్షన్ 152, ఇది భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత లేదా సమగ్రతకు హాని కలిగించే చర్యలతో వ్యవహరిస్తుందిబీ ఇందులో ప్రసంగం, రచన, డిజిటల్ కంటెంట్ లేదా ఆర్థిక మద్దతు ద్వారా వేర్పాటువాదము లేదా వేర్పాటువాద కార్యకలాపాలు ఉన్నాయిబీ సెక్షన్ 192, అల్లర్లను సృష్టించే ఉద్దేశ్యంతో ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టడంబీ సెక్షన్ 196 (((1) ఎ), మత, జాతి, భాషా, ప్రాంతీయ లేదా కుల సమూహాల మధ్య శత్రుత్వం లేదా ద్వేష భావాలు లేదా దురభిప్రాయాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలను కవర్ చేస్తుందిబీ సెక్షన్ 196 (((1) బి), మతపరమైన సామరస్యాన్ని, సామరస్యాన్ని భంగపరిచే లేదా ప్రజా ప్రశాంతతను భంగపరిచే చర్యలకుబీ సెక్షన్ 197 (((1) డి), భారతదేశ ఐక్యత, సమగ్రత లేదా భద్రతను ప్రమాదంలో పడే తప్పుడు సమాచారాన్ని సృష్టించడం లేదా ప్రసారం చేయడం లేదా ప్రచారం చేయడం.పోలీసు విచారణ కొనసాగుతోందిబీ రాంధ్వా కస్టడీలో ఉన్నాడు

# ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి

**మందమర్రి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**
సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్, కొత్తగూడెం ఎస్ఓటు జిఎం జివీ కోటిరెడ్డి, ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్ లు సూచించారు. 56వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా సేఫ్టీ కమిటీ బృందం శుక్రవారం మందమర్రి ఏరియాలోని జీవీటీసీ ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేఫ్టీ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి, ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్ లు మాట్లాడుతూ, అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని, దీంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండి, సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందన్నారు. సంస్థ మనుగడ ఉండాలంటే వంద శాతం పనిగంటలు ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన రక్షణ పరికరాలను, పనిముట్లను వాడి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని పిలుపునిచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి సూచించారు. సింగరేణి లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అని స్పష్టం చేశారు.అనంతరం గనిలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగులు గురైనప్పుడు ఉద్యోగికి అందించే ప్రథమ చికిత్స గురించి ఫస్ట్ ఎయిడ్ మెంబర్స్ ఉద్యోగులకు వివరించారు. ఈసందర్భంగా ఏరియా కమ్యూనికేషన్ సెల్ ఆధ్వర్యంలో రక్షణ జాగ్రత్తలు గురించి వివరిస్తూ, ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించిన లఘు నాటిక, వీక్షకులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సేఫ్టీ కమిటీ సభ్యులు వి వెంకటరాజు, వివి మధుకర్, జివిటిసి మేనేజర్ టి శ్రీధర్, శిక్షకులు అశోక్, సీనియర్ అధికారులు, జివిటిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బండారి సూరిబాబు

**మందమర్రి, డిసెంబర్ 12 తెలుగు వెలుగు**
బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బండారి సూరిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఇతర అనుబంధ సంఘాల నాయకులు సూరిబాబు ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ లు మాట్లాడుతూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు సూరిబాబును పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. సూరిబాబు పార్టీకి చేసిన సేవలను గుర్తించి, పార్టీ అధిష్టానం ఆయనను పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిందన్నారు. ఈ సందర్భంగా బండారి సూరిబాబు మాట్లాడుతూ,



తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే, బాల్క సుమన్ కు, పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, పార్టీ అధిష్టానానికి, సహకరించిన పార్టీ, అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తూ, పార్టీ సూచన మేరకు పనిచేస్తానని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం. సర్పంచ్ అభ్యర్థిని బొల్లా రజిత రామచంద్ర రెడ్డి




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 12**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం , ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తా.

నర్సక్క పేట మార్పు కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.

సర్పంచ్ అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి.

ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆ గ్రామ సర్పంచి అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముగిసిన నేపథ్యంలో నర్సక్క పేట గ్రామంలో బోల్ల రజిత రామచంద్ర రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి, బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని బోల్ల రజిత రామచంద్రారెడ్డి కోరారు. పట్టభద్రురాలైన తనకు గ్రామ సమస్యలపై అవగాహన ఉందని, గ్రామ అభివృద్ధి , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని రజిత తెలిపారు. సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా , అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొనసాగుతానని తెలిపారు. ప్రధానంగా రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులు, మురికి కాలువలు , వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ , చెత్త కోసం డంపు యార్డ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ , స్మశాన వాటిక , అంగన్వాడి సెంటర్, ప్రజా ఆరోగ్య కేంద్రం , ఓపెన్ జిమ్ , క్రీడా ప్రాంగణం వంటి మౌలిక వసతుల ఏర్పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె హామీ ఇచ్చారు .అన్ని వర్గాల ప్రజలు, యువకులు, రైతులు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు , నిరుపేద కుటుంబాలు , విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం , ఆయా కుల వృత్తుల ఉపాధి కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో, రుణాలు ఇప్పించడానికి, ఆయా కులాల ప్రజలను ఆదుకోవడానికి తగిన సహయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉపాధి మార్గాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా, ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు , ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మండలంలోనే నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని బోల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి ,ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, 14వ తేదీ ఆదివారం రోజున జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు (క్రమ సంఖ్య 3) కు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బోల్ల రజిత రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా గ్రామ ఓటర్లను కోరారు.

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

-జిల్లా మహా సభల పోస్టర్ ఆవిష్కరణ
-మామిడి సోమయ్య సంఘం వ్యవస్థాపకులు
-సంఘంతో వారికి సంబంధం లేదనడం అవివేకం
-టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పేరుతో వసూళ్ళకు వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి



**తెలుగు వెలుగు ప్రతినిధి ఖమ్మం/డిసెంబర్ 12**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈనెల 14వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్, నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈనెల 9న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన ఫెడరేషన్ జిల్లా సన్నాహక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ మహాసభ జరుగుతుందని, జిల్లా లోని జర్నలిస్టులందరూ పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు.

జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేసి జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడానికి నూతన నాయకత్వ ఎన్నిక కోసం జిల్లా మహాసభ జరుగుతుందని తెలిపారు. ఫెడరేషన్ సంఘాన్ని స్థాపించి, గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేసి, జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న మామిడి సోమయ్య కు టీడబ్ల్యూజేఎఫ్ తో ఎటువంటి సంబంధం లేదని అనడం అవివేకమని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరని వారన్నారు. సంఘాన్ని ఒక పార్టీకి, ఒక పత్రికకు పరిమితం చేయాలని చూస్తున్నదెవరో, జర్నలిస్టులందరి పక్షం ఉండాలంటున్నదెవరో జర్నలిస్టులే గ్రహిస్తున్నారని, సంఘాన్ని తమ స్వప్రయోజనాలకు జేబు సంస్థగా వాడుకుంటున్నారని విమర్శించారు. సంఘం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల రెండేళ్ల కాలపరిమితి ముగిసి చాలా కాలమైందని, అన్ని కమిటీలు రద్దయినట్లు గత నెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ప్రకటించినప్పటికీ కొందరు ఇంకా తమ పదవులను అనుభవిస్తూ, తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు బహిరంగ ప్రచారం జరుగుతుందని, ఇప్పటికీ వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తుందని, టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పేరుతో వసూళ్ళకు వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, జిల్లా కమిటీ ఏర్పాటు, హెల్త్ స్కీమ్ ప్రమాద బీమా ఏర్పాటు, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ-హక్కులు, తదితరఅంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, ఆయా రంగాల ప్రముఖులు, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపు నిచ్చారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, కందరబోయిన, కృష్ణ, ఉపేందర్, శ్రీధర్, షకీల్, నజీర్, స్వర్ణ , అఖిల్, ప్రణయ్, హేమంత్, కాశి, శశి, శివకుమార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా చేయి చేసుకున్న సిఐ పై చర్యలు తీసుకోవాలి

**- మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్**



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని,డిసెంబర్ 12 :**

తనపై అకారణంగా చేయి చేసుకున్న మంథని సిఐ రాజు పై చర్య తీసుకోవాలని లక్కేపూర్ మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై కూర కోటేష్ తన అనుచరులతో దాడి చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎలాంటి విచారణ చేయకుండా మంథని సిఐ రాజు కూర కోటేష్ చెప్పిన మాటలు విని మా గ్రామం తోట గోపయ్య పల్లెకు వచ్చి గ్రామస్తుల అందరి ముందు దుర్భాషలాడుతూ నాపై నా కుమారుడిపై గ్రామస్తులు చూస్తుండగానే చేయి చేసుకున్నాడనీ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన గొడవపై ఎలాంటి విచారణ జరపకుండా నిజా నిజాలు ఏమిటో తెలుసుకోకుండా రౌడీ షీటర్ అయిన కూర కోటేష్ కు అనుకూలంగా వ్యవహరించారని పర్వతాలు యాదవ్ ఆరోపించారు. నా 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో పలుమార్లు ఎంపీటీసీగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికై లక్కేపూర్ గ్రామానికి ఎంతో సేవ చేశానని ఈరోజు వరకు చుట్టుపక్క గ్రామాల్లో నాకున్న మంచి పేరు నా రాజకీయ ఎదుగుదలను మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ముందుకెళ్లుతున్న తరుణంలో అది చూసి ఓర్వలేక రౌడీ షీటర్ కూర కోటేష్ నన్ను అంతమొందించేందుకు రెక్కి నిర్వహించి నేను తోటగోపయ్యపల్లకి వెళుతుండగా మార్గం మధ్యలో కారు అడ్డంపెట్టి నన్ను అంతమొందించే ప్రయత్నం చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికైనా పోలీసులు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరగకుంటే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తానన్నారు. ఈ సందర్భంగా లెక్కేపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ పర్వతాలు యాదవ్ మా లక్కేపూర్ గ్రామానికి ప్రచారానికి రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రచారం కోసం మా గ్రామానికి పర్వతాలు యాదవ్ రాలేదని లక్కేపూర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు పర్వతాలు మద్దతుగా వచ్చి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్, మైనార్టీ నాయకుడు ఎండి సల్మాన్, దూడపాక రాజయ్య, మంథని మల్లయ్య, నాంపల్లి బాలయ్య, మిట్ట రాజయ్య, తొగరి రాజీర్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయం



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, డిసెంబర్ 12:**

మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ గా గెలవడం పట్ల మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ప్రజల విజయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయమని ఆయన తెలిపారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హంసిని-ధార్మిక స్కూల్‌లో సైన్స్ ఫెయిర్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని హంసిని, ధార్మిక స్కూల్లో శుక్రవారం విద్యార్థులు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. వినూత్న ఆలోచనలతో దాదాపు 200 ప్రాజెక్టులు తయారు చేసి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థుల ఉత్సాహం, శోధనా తపన స్పష్టంగా కనిపించింది. సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ విద్యార్థులు రూపొందించిన మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించడం ఈ సైన్స్ ఫెయిర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లల ప్రతిభను ప్రత్యక్షంగా చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తులు

**- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లె గ్రామానికి చెందిన వనపర్తి మహేందర్ అకాల మరణాన్ని చింతిస్తూ అతని కూతురు పేరుపై రెండు లక్షల రూపాయల ఫిక్స్ డ్ బాండ్ ను మహేందర్ పదవ తరగతి మిత్రులు, సుభాష్, రెడ్డి యూత్ క్లబ్ సభ్యులు సింగపూర్ మిత్రమండలి బృందం శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. 2 లక్షల రూపాయల ఫిక్స్ డ్ బాండ్ ను అందించిన గ్రామస్తులకు మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజి ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, సుభాష్ యూత్ అధ్యక్షులు విక్కుర్తి సాయి, అయిత వెంకన్న, కొట్టాల కార్తీక్, మిట్టపెల్లి సునీల్, సుదవేని నరేష్, బూర శివ, బండి అనిల్, తదితరులున్నారు.

# కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ






**తెలుగు వెలుగు-హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన తెలంగాణ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025-26 పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ మరియు కిక్ బాక్సింగ్ కోచ్ సాంబశివ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఛాంపియన్షిప్ పోటీలలో మన పాఠశాల విద్యార్థులు బెజ్జంకి ఈశ్వర్, గన్నారపు కార్తీక్, సాయి క్రిష్, జాతిన్ తేజ్, అన్వేష్ రెడ్డి, స్మితిక లు పాల్గొని సిల్వర్ మెడల్స్, బ్రాంజ్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్స్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీరిని పాఠశాల ప్రిన్సిపల్ మరియు డీన్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ నాయకుడు పాగె రాజయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 12:**

మహాముత్తారం మండలం స్తంభంపల్లి పీపీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పాగె రాజయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు మంథని పట్టణంలోని రాజగృహ లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారి వెంట పలువురు పాల్గొన్నారు.

# ఓ.సి.ఏం.1 గనిని తనిఖీ చేసిన రక్షణ కమిటీ బృందం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 12:**
56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఆర్.జి.3 ఏరియా ఓ.సి.ఏం.1 గనిని శుక్రవారం సి.హెచ్. వెంకట రమణ జిఏం (ఆర్ అండ్ డి) నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం గనిని తనిఖీ చేసింది. ఈ సందర్భంగా గని పై జరిగిన సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర్ రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఓ.సి.ఏం.1 గని అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిన గని అని, గత రెండు సంవత్సరాలుగా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధిస్తూ ఉత్తమ అవార్డులు పొందుతుండడం కార్మీకుల, అధికారుల సమన్వయానికి ఉదహరన అని ప్రశంశించారు. రక్షణ కమిటీ బృంద కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ ఓ.సి.ఏ.1 గనిని సింగరేణిలో ఉన్న అన్ని గంటలకు తల్లి లాంటిదని సింగరేణిలో అందరూ అనుకుంటారని, అమాదిరిగానే గని కార్మికులు,అధికారులు కఠినమైన అన్ని అడ్డంకులను అవలీలగా దాటుకుంటూ ఉత్తమ గనిగా తీర్చిద్దుకున్నారని, ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని కోరారు. అనంతరం గని కార్మీకులు రమేష్, రాధాకృష్ణ, రాజు,జెగదీశ్, రామస్వామి, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన రక్షణ నాటిక "మన రక్షణ-మన బాధ్యత" ఆహుతులను అలరించగ రక్షణ కమిటీ కన్వీనర్ వెంకటరమణ కళాబృందాన్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, మేనేజర్ పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్ లతోపాటు అధికారుల, కార్మిక సంఘాల నాయకులు ఏం.అర్.సి.రెడ్డి, డి.తిరుపతిరావు, జి.తిరుపతి, కొల శ్రీనివాస్, సాయి స్వరూప్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల షెడ్యూల్ సవరించాలి

- STU రాష్ట్ర అధనపు ప్రధానకార్యదర్శి సాన కిషన్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 12**
ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలు షెడ్యూల్ 33 రోజుల పాటు సుదీర్ఘంగా ఉండడం ఇబ్బందికరం. పరీక్షల ఒత్తిడి, భయం,మానసిక ఆందోళనను విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు నెలరోజులపాటు భరించడం ఆశాస్త్రీయమని, వెంటనే షెడ్యూల్ ను సవరించాలని STU రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుపతి రావు , శ్యామ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరీక్షల ఒత్తిడిని తొలగించాలని CCE అమలు చేస్తూ మరోవైపు సుదీర్ఘంగా పరీక్షల షెడ్యూల్ ఇవ్వడం సమంజసంగా లేదన్నారు. కేంద్ర సిలబస్ తో పోల్చుకున్నప్పుడు సౌకర్యాలు, వసతి,సిబ్బంది, తదితర అంశాలు ఆ స్థాయిలో ఉన్నప్పుడే విద్యార్థులు అలాంటి పరీక్షలకు సంసిద్దులుగా ఉంటారన్నారు. మండు వేసవిలో పాఠశాలల సమయాలు మారుస్తూ, సిబ్బందిని అటు పాఠశాలలకు, పరీక్షా కేంద్రాలకు తింపడం, మూల్యాంకన పత్రాలు, ప్రశ్నాపత్రాలను భద్రపరచడంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. విద్యార్థి సెలవుల్లో చదవడానికి బదులు చదివింది మరచిపోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను వదలకుండా నెలరోజులు ఉండడం కష్టసాధ్యమన్నారు. పదవ తరగతి పరీక్షల ప్రభావం మిగతా హోం ఎగ్జామ్స్ పై, పోటీ పరీక్షలపై పడి అన్ని అలస్యమవుతాయని వెంటనే పూర్వరీతిగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

## మానేరు విద్యార్థికి అంతర్జాతీయ ఫిడే రేటింగ్..




- 1503 రేటింగ్ సాధించిన లిఖిత్ చైతన్య
- అభినందించిన చైర్మన్ అనంతరెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 12**
కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన చదరంగ క్రీడాకారుడు ఈగ లిఖిత్ చైతన్య తన చెస్ కేరీర్‌లోనే అరుదైన ఘనతను సొంతం చేసుకున్నట్లు విద్యాసంస్థల పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. విజయవాడ కేంద్రంగా ఇటీవల జరిగిన 1800 లోపు అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చెస్ క్రీడాకారులకు అంతర్జాతీయ ఫిడే చెస్ ఆర్గనైజేషన్ తాజాగా రేటింగ్‌లను విడుదల చేయగా లిఖిత్ చైతన్య 1503 అంతర్జాతీయ చెస్ రేటింగ్ ను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్బంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి అభినందించారు. అంతర్జాతీయ చెస్ రేటింగ్ క్రీడాకారులతో తలపడి వారిపైవిజయం సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో చెస్‌లో ఉన్నత స్థాయికి ఎదుగాలని సూచించారు. విద్యార్థుల మేధస్సుకు చెస్ క్రీడ పదను పెడుతుందన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ జి సరితారెడ్డి, విశ్వనాథ్ చెస్ అకాడమీ డైరెక్టర్, కోచ్ అంతగిరి రాజేంద్రప్రసాద్, పీఈటీలు మహేందర్, తిరుపతి, స్వామి, జహేదాలతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి

- వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించండి: టిడబ్ల్యూజేఎఫ్



**తెలుగు వెలుగు ప్రతినిధి మేడ్చల్/ కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12**
మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.
వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు.
రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా, టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రహీం ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జంతర్‌మంతర్ ఢిల్లీని కుదిపేసిన బీసీల గర్జన

**తెలుగు వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ డిసెంబర్ 12**
42% రిజర్వేషన్ బిల్లు వెంటనే పెట్టాలి - పెట్టకపోతే దేశవ్యాప్తంగా ముట్టడులు తప్పవని హెచ్చరిక! బీసీ హక్కుల కోసం పోరాడుతున్న వారిని అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వ పోలీసుల అత్యాచారాన్ని ధిక్కరించిన భారీ నిరసన



**న్యూఢిల్లీ, జంతర్‌మంతర్:**
దేశ రాజధాని ఢిల్లీ జంతర్‌మంతర్‌లో శుక్రవారం బీసీల పోరాటం ఆగ్రహంతో ఉప్పొంగి పార్లమెంట్ వేదికను తాకింది.
42% రిజర్వేషన్ బిల్లు వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది బీసీ కార్యకర్తలు ఢిల్లీ వీధుల్లో ఆగ్రహజ్వాలలు రగుల్చారు. పార్లమెంట్ వైపు పాదయాత్రగా ముందుకు సాగిన నేతలను అడ్డుకునేందుకు పోలీసులు అడ్డుకోగా ఘర్షణాత్మక వాతావరణం నెలకొంది.

పోలీసుల దౌర్జన్యంపై ఆగ్రహంతో కార్యకర్తలు
"బీసీలను ఎవరూ అడ్డుకోలేరు!"
"పోలీసుల దౌర్జన్యం మాయమవ్వాలి!"
"42% బిల్లు పెట్టాలి.. ఇప్పుడే పెట్టాలి!"
అని ఢిల్లీ మొత్తం మార్మోగేలా నినాదాలు చేశారు.

### డాక్టర్ అరుణ్ కుమార్ ఆగ్రహ గర్జన

"బీసీలకు న్యాయం జరిగేవరకు ఈ పోరాటం ఒక్క క్షణం కూడా ఆగదు. బిల్లు ఇవ్వకపోతే పార్లమెంటును, రాష్ట్ర ప్రభుత్వాలను కూడా ముట్టడించాల్సి వస్తుంది. ఇచ్చేవరకు మేము వెనక్కు తీయం!" అని డా. అరుణ్ కుమార్ ఢిల్లీ గగనతలాన్ని ఛేదించేలా గర్జించారు.

### ఆర్ కృష్ణయ్య కుమారుడిగా

"మా నాన్న చేపట్టిన బీసీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నేను సిద్ధం. బీసీల భవిష్యత్తు కోసం చివరి శ్వాస వరకు పోరాడతాను" అని ఆయన స్పష్టం చేశారు.

### "బీసీ సీఎం తప్పదు!" - ఆది మల్లేశం పటేల్ హెచ్చరిక

"బీసీల రాజ్యాధికారం రాబోతోంది. ఎవరు అడ్డొస్తే వారిని ప్రజాస్వామ్యమే తిరస్కరిస్తుంది.
బీసీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం.. ఇది మా శక్తి, ఇది మా గర్జన!" అని ఆది మల్లేశం పటేల్ హెచ్చరించారు.

### వందలాది మంది కార్యకర్తల రణభేరి

ఈ భారీ ఆందోళనలో నీలం వెంకటేష్, గంగారం, పద్మ, జక్కని సంజయ్, అనంతయ్యతో పాటు వందలాదిమంది బీసీ కార్యకర్తలు పాల్గొని రిజర్వేషన్ పోరాటాన్ని చరిత్రలో నిలిచిపోయేలా చేశారు.

# గెలిచిన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 12**
కాంగ్రెస్ పార్టీ బలపరచిన వారితో పాటు మిగతా సర్పంచులను సైతం కలిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరి ఆహ్వానించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
వారి వద్దకే వెళ్లి సుడా చైర్మన్ అభినందనలు తెలుపగా సంతోషం వ్యక్తం చేసిన సర్పంచులు
ఇప్పటికే పలు గ్రామాలలో సుడా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టిన సుడా చైర్మన్
కొత్తపల్లి మండలం లోని గ్రామాలలో గెలిచిన సర్పంచ్ ల వద్దకే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వయంగా వెళ్లి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గత పది రోజులుగా ఎప్పటికప్పుడు వారి గెలుపుకోసం పాటుపడడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసే విధంగా కృషి చేసి సుడా నిధుల ద్వారా చేస్తున్న అభివృద్ధితో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి వారి గెలుపుకు సహకరించిన సుడా చైర్మన్ కు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచులతో పాటు ఇతర సర్పంచులను సైతం కలిసి వారిని శాలువాతో సత్కరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.సుడా చైర్మన్ సన్మానం చేసిన వారిలో బోగొండ అయిలయ్య చామన్ పల్లి,కూర నరేష్ రెడ్డి చర్లభూత్కూర్,మోతె ప్రశాంత్ రెడ్డి దుబ్బపల్లి,గుర్రం సంధ్య తిరుపతి బహదూర్ ఖాన్ పేట్,బొద్దుల విజయలక్ష్మి ఫకీర్ పేట్,భాషవేని సరోజన మల్లేశం చేగుర్తి,వడ్లూరి అంజయ్య నల్లగుంట పల్లి,ఆకుల యాదగిరి తహర్ కొండా పూర్ ఉన్నారు.





# నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్..



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 12**

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.గ్రామ సమస్యలకు పరిష్కారం చూపెట్టండి.
- పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.
- గెలిచినా,ఓడినా ప్రజల మధ్యే ఉంటున్నా...సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..

పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని,గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని



నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్-మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ,భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నాగారం గ్రామంలోనీ అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని,హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం,ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని,స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.
20

## రాజన్న ఆలయంలో శ్రీ కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం అష్టమి సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా, ఆలయ అర్చకులు, వేదపండితులు స్వామివారికి ఏకాంతంగా అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొత్తగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన జాడి బాల్రెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 12**
రామడుగు మండలం సర్పంచ్ ఎన్నికల్లో తిరుమలాపూర్ సర్పంచ్ గా మోదీ రవీందర్, కొరటపల్లె సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ ,పందికుంటపల్లి సర్పంచ్ దయ్యాల లత వీరయ్య, కొక్కెరకుంట ఉపసర్పంచ్ మేముండ్ల కుమార్, పందికుంటపల్లి ఉపసర్పంచ్ వినోద్ , వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించిన రామడుగు ఎన్నికల ఇంచార్జ్ జాడి బాలారెడ్డి , మండల ఇంచార్జ్ లాల సందీప్ కుమార్. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మద్దతు ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో విజయం పొందిన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. గ్రామాల్లో పిఎం నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలు సర్పంచ్ సర్పంచ్ నిర్వహించకపోవడం వల్ల గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. నరేంద్ర మోది నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయడం వల్ల గ్రామాలకు చాలా వరకు అభివృద్ధి అయ్యే అవకాశం



ఉంది అన్నారు. ఉచిత బియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీరుతుందని, ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి దొరుకుతుందని, కిషన్ సమ్మన్ నిధి ద్వారా సంవత్సరానికి 6000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నారు అన్నారు. ప్రజలంతా బిజెపి పార్టీ వైపు



చూస్తున్నారని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదరి నరేష్, ఎర్రోళ్ల ప్రశాంత్, రిటైర్డ్ ఉద్యోగులు బొంగోని పరశు రాములు, కొత్తపల్లి మాజీ మండల అధ్యక్షులు కేంచే శేఖర్, అక్షయ్, శ్రీనివాస్, వరాల అనిల్, గుంట సంజీవ్, జాడి వంశీ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ పై కత్తులతో దాడి

### – ఆసుపత్రిలో పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నాగయపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పై దుండగులు కత్తులతో దాడి కి పాల్పడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు దుండగులు రాజు పై దాడికి ప్రయత్నించగా దాడి నుండి తప్పించుకునే ప్రయత్నంలో తల భాగంలో కత్తిపోటుకు గురయ్యాడు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ వేములవాడలోఈ దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. తీవ్ర గాయాలైన రాజును స్థానికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాస్పిటల్‌కు వెళ్లి రాజును పరామర్శించారు. తనపై దాడికి పాల్పడింది నాగాయపల్లి గ్రామానికి చెందిన శివతో పాటు మరో వ్యక్తి ఉన్నట్లు రాజు తెలిపాడు. ఈ సంఘటనపై వేములవాడ రూరల్ మండల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కూరగాయల మార్కెట్ పై అవగాహన సదస్సు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 12:**
గోదావరిఖనిలో అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో శుక్రవారం కూరగాయల మార్కెట్ అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కటింగ్ తో పాఠశాల ఆవరణలో ప్రీ ప్రైమరీ చిల్డ్రన్ కు కూరగాయల మార్కెట్ పై అవగాహన కల్పించుటకై



అంగరంగ వైభవ రంగులతో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ముచ్చటైన వేషాధారణలో సరసమైన ధరలకు కూరగాయలు అమ్మారు. చివరిసారిగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని



తెలిపాలు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడుముంజ ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్

### – కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో నూతంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వేముల నాగరాజు, మాజీ సర్పంచ్ పెద్ది నవీన్ లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన కొడుముంజ పాలకవర్గానికి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడుముంజ నూతన సర్పంచ్ కదిరే రాజు గ్రామస్తులు ఉన్నారు.

## సాయిబాన్ పేటలో హెూరాహెూరి ఎన్నికల ప్రచారం



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి :**
గ్రామపంచాయతీ ఎన్నికల ఘట్టంలో మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఫలితాలు ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉండడంతో రెండవ దశ అభ్యర్థులకు ప్రచారం శుక్రవారం చివరి రోజు కావడంతో ముగింపు ప్రచారం సంగారెడ్డి జిల్లాలో జోరుగా కొనసాగించారు. అందోల్ మండలం సాయిబాన్ పేట గ్రామంలో



కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వాసరి మల్లేశం, బీఆర్ఎస్ అభ్యర్థి నాగిరెడ్డిలు గ్రామంలో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగిస్తూ రాజకీయ ఎన్నికల వేడిని పుట్టించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వాసరి మల్లేశం మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మద్యానికి, డబ్బులకు ఎవరు ఆశ పడవద్దని స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేసే నాయకున్ని ఎన్నుకునే ఆయుధం ఓటర్ల వద్ద ఉందని ఇలాంటి ఓటు అనే వజ్రాయుధాన్ని వృధా చేయకుండా అభివృద్ధికి పాటుపడే అభ్యర్థికి ఓటు



వేయాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి శేరి నాగిరెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని, తాను ఒక ఆశయంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో సర్పంచ్ బరిలో ఉన్నానని తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇదిలా ఉండగా ఇద్దరు అభ్యర్థులు గ్రామానికి సేవ చేసేవారు ఓటర్ మహాశయులు ఎవరు ఆశీర్వదిస్తారో ఆదివారం వరకు వేచి చూడక తప్పదు.

## యూరియా కొరత ని ఆసరాగా చేసుకుని రైతులను నిలువు దోపిడి చేస్తున్న ఫర్టిలైజర్ షాపు యాజమాన్యం.



హుజురాబాద్ లోని పలు ఫర్టిలైజర్ షాపు లు యూరియా కోసం వెళ్తున్న రైతులకు అవసరం లేకపోయినా పురుగుమందులు అంటగడుతున్నారు. రెండు యూరియా బస్తాలు కావాలి అంటే సుమారు 2 నుండి 3 వేల రూపాయల పురుగుమందులు కొనాలి లేకపోతే యూరియా ఇవ్వడం లేదు అని రైతులు వాపోతున్నారు. మరికొన్ని రోజులలో వరి నాట్లు ప్రారంభం అవుతున్న కారణం గా ఇలా రైతుల అవసరం ని ఆసరాగా చేసుకుని రైతులను నిండా ముంచుతున్నారు. ఇట్టి విషయం పై వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకుని ఈ దోపిడి అరికట్టాలి అని రైతులు కోరుతున్నారు.

## ఆడబిడ్డగా గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తా

### –గడపగడపకు కాంగ్రెస్ అభ్యర్థి మల్లేశ్వరమ్మ ప్రచారం

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
గ్రామ ఆడబిడ్డగా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిన్నపట్ల మల్లేశ్వరమ్మ అన్నారు. అందోలు నియోజకవర్గం వట్టిపల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి చిన్నపట్ల మల్లేశ్వరమ్మ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజలతో ఆమె మాట్లాడారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు మీ విలువైన ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటూ "గతంలో కూడా కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు



చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల వద్ద సీసీ రోడ్డు, ప్రైమరీ స్కూల్ రోడ్డు, పలు కాలనీల్లో సీసీ రోడ్లు వేయించాము. ఈసారి అవకాశమిస్తే ఇంకా పెద్దఎత్తున అభివృద్ధి చేపడతా" అని మల్లేశ్వరమ్మ హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ శివశరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఎప్పుడూ ముందుంటుందని, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ చేసిన పలు అభివృద్ధి పనులను వివరించారు. గ్రామం అభివృద్ధి కావాలంటే సర్పంచ్ అభ్యర్థి మల్లేశ్వరమ్మతో పాటు వార్డ్ సభ్యులందరినీ గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చిన్నపట్ల సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ శివశరణ్, మాజీ ఉప సర్పంచ్ బస్వరాజ్, ఆత్మకమిటీ డైరెక్టర్ పెద్దగోళ్ళ సాయిబాబా, పెద్దపట్ల రాజు పటేల్, చిన్నపట్ల పరమేశ్వర్, జుట్టు పెద్ద నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ మంగలి వీరయ్య, మంతూరి రాజు, వెంకట్ యాదవ్, శ్రీకాంత్, ఒగ్గు మహేష్, చెన్నగొల్ల మహేష్, వడ్ల సంగన్న, వడ్ల గురువు, మాజీ ఎంపీపీ అనుసమ్మ, మల్లుగాళ్ల శివలీల, ఒగ్గు రమేష్, సాయి ప్రకాష్, జుట్టు చిన్న నర్సింలు, సకూరి అశోక్, అల్లదుర్గం విష్ణు, సకూరి సంగన్నతో పాటు గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం...

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 12**



పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల్లోని పలు గ్రామపంచాయతీల్లో విజయం సాధించిన సర్పంచ్ లను ఆయన శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం ఉందని తేలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికలు చెంప పెట్టులాంటివని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని ఆయన దీమా వ్యక్తం చేశారు.

## ఏరియా ఆసుపత్రిలో డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ ఆదేశాల మేరకు, జిల్లా డిఎల్ఎస్ఏ సెక్రెటరీ, సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణా చారి సూచనల ప్రకారం శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి, హెల్ప్ డెస్క్ ను న్యాయవాదులు ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోగులకు అందిస్తున్న వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, చికిత్సలకు సంబంధించి అవసరమైన వివరాలు అందించడానికి, సహాయం చేయడానికి పానెల్ అడ్వొకేట్లు, పారాలీగల్ వాలంటీర్లతో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు




చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ ఆరోగ్య పథకాలు , సదుపాయాలు, వాటి వివరాలు తెలుసుకొని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్లు సంతోష్ చారి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ నయీమ్, లోక్ అదాలత్ మెంబర్ ఆడెపు వేణు, ల్యాడ్స్ డిప్యూటీ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, ప్యానల్ అడ్వకేట్ అరుణ, పారా లీగల్ వాలంటీర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పల్లి లో బీఆర్ఎస్ అభ్యర్థి మమత ప్రచారం

**కోహీర్/డిసెంబర్ 12(తెలుగు వెలుగు):-**



కోహీర్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ మమత ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈనెల 14న జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా, ఆమె గ్రామ అభివృద్ధిని తమ ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అందించిన హామీలను నెరవేర్చిన అనుభవాన్ని గుర్తు చేసుకొని, అధికార కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అభ్యర్థిమమత విమర్శించారు. గ్రామంలో మురికి కాలువలు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎలుకుర్తి గ్రామ యువకుడు ఆడెపు శివకుమార్ మరణంపై సానుభూతి

**- హెల్మెట్ ప్రాముఖ్యాన్ని గుర్తు చేసిన డాక్టర్ మార్త రమేష్**



**తెలుగు వెలుగు: గీసుగొండ**

ఎలుకుర్తి గ్రామానికి చెందిన విగ్నేశ్వర యూత్ సభ్యుడు ఆడెపు శివకుమార్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. నేడు నిర్వహించిన వారి చివరి రోజు కార్యక్రమంలో నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ హాజరై, శివకుమార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో హెల్మెట్ లేకపోవడం ప్రాణాంతకమైందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు సూచించారు. డాక్టర్ రమేష్ సందేశం "ప్రాణం ఎంతో విలువైనది. చిన్న జాగ్రత్త ఒక కుటుంబాన్ని కాపాడగలదు."

# ఘనంగా భయ్యా సాహెబ్ యశ్వంత్ రావ్ అంబేద్కర్ జయంతి

**తెలుగు వెలుగు కొమురం భీమ్ డిసెంబర్ :12**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తనయుడు, భారత న్యాయ శాఖ మంత్రి, విద్యావేత్త సామాజిక కార్యకర్త ,డాక్టర్ భయ్యా సాహెబ్ అంబేద్కర్ 113వ జయంతి వేడుకలను శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,గౌరవ అధ్యక్షులు సీనియర్ నాయకులు,జయరాం ఉప్రే మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి,పత్రిక సంపాదకులుగా ఉన్నా, తన జీవితాంతం బౌద్ధ మత వ్యాప్తి కోసం ఉద్యమం చేశారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ముక్నాయక్ దినపత్రిక ను ముందుండి నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ ఉప్రె కార్యదర్శి రోషన్ రాజా అధ్యక్షులు శ్యామ్ లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,నాయకులు విట్టల్ ,శ్రీనివాస్,రమేష్ ఇంద్రజిత్, ప్రతాప్, మనోజ్, సురేష్ ,తిరుపతి, స్వాగత్ , తదితరులు పాల్గొన్నారు

# రంగాపురం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానంటున్న సర్పంచ్ అభ్యర్థి హేమలత కృష్ణారెడ్డి

**- గ్రామ అభివృద్ధి నా ముఖ్య ఉద్దేశం**

**తెలుగు వెలుగు పెబ్బేర్ డిసెంబర్ 12**



పెబ్బేరు మండలంలో మూడో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు పై ఎత్తులతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి హేమలత కృష్ణారెడ్డి మాట్లాడుతూ తను గ్రామం కోసం 40 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్నానని విద్య వైద్యం కోసం ఎవరు వచ్చి తనను అడిగిన వెంటనే స్పందించి సహకరిస్తున్నానని అలాగే మా గ్రామంలో ఎవరు చనిపోయిన ప్రతి ఒక్కరికి కులం మతాలకతీతంగా తక్షణసాయంగా 5000 రూపాయలు అందిస్తున్నారని, పేద విద్యార్థుల అండగా చదువులకు, ఆరోగ్యం బాగా లేకపోయినా వెంటనే ఆర్థిక సహాయం చేస్తున్నానని. 64 వృద్ధ దంపతులకు 60 సంవత్సరాలు పైబడిన వారికి బట్టలు పెట్టి ఒడిబియ్యం అందజేశానని అలాగే గ్రామంలో వాల్మీకి విగ్రహం, గంగమ్మ తల్లి, భగీరథ విగ్రహాలు పెట్టడానికి కృషి చేశానని చింతల వెంకటేశ్వర దేవాలయ పునరుద్ధరికి తన వంతు కృషి ఇక ముందు కూడా నిరంతరం నా వంతే కృషిగా రంగాపురం గ్రామ అభివృద్ధికి సిసి రోడ్లు గాని డ్రైనేజీ గాని తాగునీటి సౌకర్యం వీధిలైట్లు తప్పనిసరిగా అందిస్తానని రంగాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి హేమలత కృష్ణారెడ్డి తెలియజేశారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం ఎం పి రఘురాం రెడ్డి

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 12**

మారుమూల గిరిజన గ్రామాల్లో ఎం పి విస్తృత ఎన్నికల ప్రచారం మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.పాల్వంచ మండలం పరిధి లోని మారుమూల గిరిజన గ్రామాలైన చంద్రాలగూడెం,రేగులగూడెం,బంజర,వల్లారం,లక్ష్మీదేవిపల్లి,ఉల్వనూరు,మందెర కలపాడు,మొండికట్ట(సత్యనారాయణ పురం),కారేగట్టు,ప్రభాతనగర్(రెడ్డిగూడెం),పాత సూరారం,కొత్త సూరారం,తొగ్గూడెం, గ్రామాల్లో ఎం.పి విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం గావించారు ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు.పేద బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.ఎం.పి రఘురాం రెడ్డి కి ఘన స్వాగతం పలికిన గిరిజనులు ఎన్నికలప్రచారం కోసం పర్యటించిన ఎం.పి రఘురాం రెడ్డికి ఆయా ప్రాంతాల గిరిజనులు,మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.మహిళలు నుదుట కుంకుమ దిద్ది,మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు,మాజీ జెడ్ పి చైర్మన్ బరిపటి సుదేవరావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె



జానకిరెడ్డి,మాజీ జడ్పీటీసి యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు,వై వెంకటేశ్వరరావు,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్,బాలినేని నాగేశ్వరరావు,ఉండేటి శాంతివర్ధన్,డిష్ నాగేశ్వరరావు,సందు ప్రభాకర్,సాంబయ్య,ఎలుక నాగేశ్వరరావు,పిట్టల రామారావు,సమ్మెట అప్పారావు,ఎస్కే చాంద్ పాషా,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాటకు మణిహారం: 'సామాన్యుడి నుంచే అసామాన్యుడు' కొనకళ్ల సత్యనారాయణ దాతృత్వం!

**- MEIL ప్రాజెక్ట్ మేనేజర్ అయినా... ప్రజల హృదయాల్లోనే ఆయన స్థానం!**
**- 'కింద నుండి పైకి' ఎదిగినా, మట్టి రుణం తీర్చుకుంటున్న కొనకళ్ళ!**
**- రెడ్డిగుంపు ఆలయానికి తక్షణ సాయం.**

**అశ్వారావుపేట, డిసెంబర్ 12 (తెలుగు వెలుగు):**

సామాన్య నేపథ్యం నుంచి వచ్చి, దేశంలోనే అగ్రగామి సంస్థ అయిన మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (%వీజు×ూ%) లో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయికి ఎదిగిన వ్యక్తిత్వం కొనకళ్ళ సత్యనారాయణది. ప్రస్తుతం ఆయన బీహార్ రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయినా సరే, తన స్వగ్రామం అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే ఆయన తాత్కాలికంగా గ్రామానికి తిరిగి వచ్చారు.ఆయన పదవి ఎంత పెద్దదైనా, ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, సేవా స్ఫూర్తి మాత్రం మరింత పెద్దది.

**150 మంది పైననే ఇంజనీర్లకు ఆయన గురుపీఠం**

కేవలం నిర్మాణ రంగంలోనే కాదు, యువతను తీర్చిదిద్దడంలోనూ ఆయన మార్గదర్శకులు. %వీజు×ూ% లో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తూ, ఆయన 150 మందికి పైగా ఇంజనీర్లకు శిక్షణనిచ్చి, వారిని వృత్తిలో నిలదొక్కుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషించారు. కింద స్థాయి నుంచి పైకి వచ్చిన వ్యక్తి కావడం వల్లే, ఆయన కష్టపడే ప్రతి యువకుడి ఆశయాన్ని, ఆవేదనను అర్థం చేసుకోగలరు.

**ఇచ్చిన మాటే అమ్మవారికి కానుక**

అంతటి వృత్తి నిపుణుడైన సత్యనారాయణ, ఇటీవల తిరుమలకుంట గ్రామ పంచాయతీ ప్రచారంలో భాగంగా రెడ్డిగుంపులోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం దుస్థితి గురించి తెలుసుకున్నారు. 6వ వార్డు అభ్యర్థి చిప్పల రమణ ఆలయానికి రేకులు లేక భక్తులు పడుతున్న ఇబ్బందులను వివరించగా, ఆయన మనసు కదిలింది.
క్షణకాలం ఆలస్యం చేయకుండా, తన



సొంత నిధుల నుంచి ?20,000 విరాళం ప్రకటించారు. "బీహార్‌లో ఉన్నా నా మనసు, నా మూలాలు ఇక్కడే ఉన్నాయి. ప్రజల కష్టం నా కష్టమే. అమ్మ సేవ అంటే నాకెంతో ఇష్టం," అంటూ మాజీ పంచాయతీ ఉపాధ్యక్షులు జుజ్జూరి రాంబాబుకు వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు.

**నిరీక్షణ లేదు, నిబద్ధతే ఉంది: 24 గంటల్లోనే ప్రారంభం!**

సత్యనారాయణ నిబద్ధతకు నిదర్శనంగా, రాంబాబు కేవలం 24 గంటలలోపే రేకుల నిర్మాణ సామాగ్రిని తెప్పించి, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.
'ఒకవైపు దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టులకు మేనేజర్‌గా ఉంటూ కూడా, మరోవైపు సామాన్య ప్రజల దేవుడి సేవకు ఇంతటి వేగంతో స్పందించడం' ఆయన గొప్ప మనసుకు నిదర్శనం.మూగజీవాలకూ ఆయన అండ: 'అడిగితే చాలు కాదనడు' ఆయన సేవ కేవలం మానవ సమస్యలకే పరిమితం కాదు. మూగజీవాలకు నిరంతరం అన్నం, నీరు అందిస్తూ నిస్వార్థ సేవా స్ఫూర్తికి ఆయన చిరునామాగా నిలుస్తున్నారు. ఆయన పదవి, హోదా ఎంత పెద్దదైనా, ప్రజలు ఆయన్ని తమ ఇంటి మనిషిగా, 'అడిగితే చాలు కాదనని' పెద్దన్నగా చూసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోర్స రాజేష్, 6వ వార్డు అభ్యర్థి చిప్పల రమణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జుజ్జూరి దుర్గారావు, పల్లెల రామలక్ష్మయ్య (జిల్లా టెలిఫోన్ కమిటీ మెంబర్), బొడ్డు సత్యనారాయణ, పానుగంటి శ్రీను, చిప్పల బాబు రెడ్డి (వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మెంబర్), కోన రోసియ్య, కొనకళ్ళ మోహన్ రావు, వీరంకి మహేష్, యార్లగడ్డ సత్యవతి, యాట్ల చిలకరెడ్డి, చిప్పల ప్రవీణ్ రెడ్డి, ఉమ్మల కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# కంచికచర్లలో పబ్లిక్ బ్లాక్ హెల్త్ యూనిట్ శంకుస్థాపన మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

కంచికచర్లలో పబ్లిక్ బ్లాక్ హెల్త్ యూనిట్ శంకుస్థాపన మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 62 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం శంకుస్థాపన చేసి ప్రజా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయనున్నట్టు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల శుక్రవారం కంచికచర్ల పట్టణంలో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా 62 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న పబ్లిక్ బ్లాక్ హెల్త్ యూనిట్ భవనం నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్ని వసతులతో కూడిన ఈ హెల్త్ యూనిట్ నిర్మాణం పూర్తి అయితే గ్రామాలు మండల పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం కలిగిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ కమిటీల ఉపాధ్యక్షులు కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్



కోగంటి వెంకట సత్యనారాయణ బాబు కూటమి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రాజుపేట 3వ వార్డ్ మెంబర్గా నన్ను ఆశీర్వదించండి..దిడ్డి సురేష్

**గంభీరావుపేట డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని రాజుపేట గ్రామం చెందిన దిడ్డి సురేష్, మూడవ వార్డ్ మెంబర్ గా నన్ను రాజుపేట గ్రామ ప్రజలు నన్ను గెలిపించాలని, రాజుపేట గ్రామం మమకారంతో మీ ముందుకు, గ్రామ సేవకై, రాజుపేటలో ఏడవ తరగతి నుంచి చదువుకొని డిగ్రీ హైదరాబాదులో పూర్తిచేసి, వ్యాపార రీత్యా, హైదరాబాదులో స్థిరపడ్డానని, గ్రామ సేవకై మీ ముందుకు వచ్చానని, నాకు అవకాశం ఇవ్వాలంటూ, అభివృద్ధి కొరకై గౌను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు

# వెల్లంకి గ్రామంలో ప్రజా దర్బార్ ప్రజల వినతులు స్వయంగా స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

ప్రతి సమస్యపై జవాబుదారీతనంతో పనిచేయాలంటూ అధికారులకు సూచన కూటమి పాలనలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం జనసంచారం మధ్య ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అధికారులు మరియు కూటమి నాయకులతో కలిసి పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు గ్రామస్తులు తమ సమస్యలను అభ్యర్థనలు అభివృద్ధి సూచనలను ఎమ్మెల్యే నేరుగా పంచుకోవడంతో స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని పేర్కొన్నారు కూటమి పాలనలో ప్రజల వద్దకే అధికారులు చేరుకొని వారి సమస్యలను తెలుసుకుంటున్నారు ప్రతీ వినతిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలి ప్రజలకు ఇచ్చే ప్రతి హామీపై అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి” అని ఆమె అధికారులకు స్పష్టం చేశారు వెల్లంకి మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు ప్రధానంగా తాగునీరు రహదారి మరమ్మతులు విద్యుత్ సమస్యలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు వంటి



అంశాలను తెలియజేయగా సంబంధిత శాఖల అధికారులకు తంగిరాల సౌమ్య వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ప్రజా దర్బార్‌లో పాల్గొన్న గ్రామస్తులు ఎమ్మెల్యే స్పందనకు సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో మండల అధికారులు వివిధ శాఖల సిబ్బంది కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# నాకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**– ధారా రోహిణి ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి**

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 12**

బీ ఆర్ ఎస్,టీడీపీ, సిపిఐ, ఎం పార్టీలు బలపరిచిన దమ్మపేట గ్రామ పంచాయతీ ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న ,దారా రోహిణి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ,అలాగే 6 వార్డు సభ్యులు గా పోటీ చేస్తున్న మారం రామకృష్ణ గ్యాస్ పొయ్యి గుర్తు కు ఓటు వేయాలని 6 వార్డు లో ప్రచారం చేస్తున్న మాజీ.ఎం ఎల్ ఏ , నియోజకవర్గం ఇంచార్జీ మెచ్చ నాగేశ్వరరావు సున్నం నాగమణి మాజీ జడ్పీటీసి %డ% బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు , దొడ్డ రమేష్, మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు,దారా మల్లికార్జున్ రావు దమ్మపేట బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ . దమ్మపేట మండల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ నగర్ లో ప్రైవేటు ఉద్యోగి అదృశ్యం.

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా (తెలుగు వెలుగు) డిసెంబర్ 12**



ఓ ప్రైవేట్ ఉద్యోగి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ మహంకాళి టెంపుల్ దగ్గర బానోత్ బద్రి ( 20) బాలాజీ నగర్ లో నివసిస్తూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు ఉద్యోగానికి వెళు తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. తిరిగి సాయంత్రం మరల ఇంటికి తిరిగి రాలేదు. ఈ మేరకు అతని తండ్రి మంగతా కొడుకు పని చేస్తున్న ఆఫీసులో వాకబు చేయగా రాలేదని సమాధానం వచ్చింది. బద్రి గూర్చి చుట్టుపక్కల వెతికినా బంధువుల ఇళ్లల్లో వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి మంగత జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి విస్తృత పర్యటన

**– కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు ప్రజాదరణ పెంపుదల**

**తెలుగు వెలుగు/వరంగల్,**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జిల్లాలో పలు మండలాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు బలమైన మద్దతు ప్రకటించారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలిసిన ఆయన, అభ్యర్థుల గెలుపు కోసం టీమ్‌లతో కలిసి ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. హసన్పర్తి మండలం మల్లారెడ్డి పల్లిలో




కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సునీతని కలిసి వారి అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు. నడికుడ మండలంలోని రామకృష్ణాపూర్, కౌకొండ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు పెండ్లి లక్ష్మీ రాజు, మొర్తల కళ్యాణి, రాజు, ప్రచారంలో పాల్గొని గ్రామస్తులతో సమావేశమయ్యారు. పరకాల మండలం లక్ష్మీపురం, వెల్లంపల్లి గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు పుట్ట సరిత, మచ్చ మహేందర్ విజయంకోసం గడప గడపకు వెళ్లి మద్దతు కోరారు. ప్రజలు తమ అభ్యర్థులకు మంచి స్పందన ఇస్తుండటంతో స్థానిక నాయకుల్లో ఉత్సాహం నెలకొంది. సంగెం మండలంలోని ఎల్గూర్ రంగంపేట, ఎల్గూర్ స్టేషన్, బిక్కోజి నాయక్ తండా, తిమ్మాపూర్, గవిచెర్ల గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు జనగాం రమేష్, గూగులోతు మంజుల, గూగులోతు లక్ష్మణ్, వేల్పుల రాజు, బాశిపాక సదయ్య గార్లకు మద్దతు వ్యక్తం చేస్తూ గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. తరువాత జి,డబ్ల్యు,ఎం,సి 15వ డివిజన్లోని కట్ట మల్లన్న దేవాలయంలో జరిగే అయ్యప్ప పడిపూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రచారంతో గ్రామాల్లో రాజకీయ చైతన్యం పెరుగుతుండగా, అభ్యర్థుల విజయం పట్ల కాంగ్రెస్ నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# 2వ వార్డు మెంబర్గా నన్ను ఆశీర్వదించండి.. సుంకరి ప్రశాంత్..

**గంభీరావుపేట డిసెంబర్ 12 తెలుగు వెలుగు**

గంభీరావుపేట మండల కేంద్రంలోని 2వ వార్డ్ మెంబర్గా ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి గ్రామాల అభివృద్ధి చూసి అలోచించి ఓటు వేయాలని వాడలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని తప్పకుండా మీ ఆశీర్వాదం మాపై ఉండాలని నాకు ఒక్క అవకాశం 2వ వార్డు అభివృద్ధి కొరకై యువత ఆలోచించి కేటీఆర్ కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధిని చూసి”బీరువా” గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు




# కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం డిసెంబర్ 12**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు జరగగా కోరుట్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 44 మంది నూతన సర్పంచ్ లుగా గెలుపొందారు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు కోరుట్ల పట్టణంలోని జి ఎస్ గార్డెన్ లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు నర్సింగరావు సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు కోమిరెడ్డి విజయ్ ఆజాద్ లతో కలిసి ఘనంగా సన్మానించారు అనంతరం ఉప సర్పంచ్ లు గా ఎన్నికైన వారికి ఘన సన్మానం చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు . జువ్వాడి కృష్ణ రావు . కోమిరెడ్డి విజేయ్ ఆజాద్ .లు ఈ సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులది ఉప సర్పంచ్ లది కీలక పాత్ర అని గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ ఉప సర్పంచ్ లతో పాటు మీ పాలకవర్గం సభ్యులు అందరూ



కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని గ్రామలా అభివృద్ధిలో, ప్రజా సేవలో తరించి మంచి సర్పంచులుగా పేరు తీసుకు వస్తారని ఆశిస్తున్నాను అని అదేవిధంగా నా సహాయ సహకారం కూడా ఉంటాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు జువ్వాడి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేంసూరు లో సీపీఎం సర్పంచ్ రాణీ రుద్రమ్మదేవి గడప గడపకు కాలి నడకన ప్రచారం”

**నన్ను గెలిపిస్తే 18 రకాల ఊరి సమస్యలద పరిష్కారం కోసం పోరు చేస్తా”**



**డిసెంబర్12: తెలుగు వెలుగు**

వేంసూరు మండల కేంద్రం సర్పంచ్ స్థానానికి సీపీఎం బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన రాయల రాణీరుద్రమ్మదేవి శుక్రవారం బీసీ కాలనీలో గడప గడపకు కాలినడకన తిరుగుతూ,కరపత్రాలు పంచుతూ ప్రచారాన్ని చేశారు.గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న 18 రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో పోరు చేస్తాననీ,పేదలు తమ చెమట చిందించి ఇచ్చిన చందాలతో ముద్రించిన కరపత్రం అని ఎప్పటికీ దాచుకోవాల్సిన కరపత్రం ఇస్తున్నా అని ప్రజలకు అవగాహన కల్పించారు.డబ్బు,మద్యంకు మన తలరాతలు మార్చే ఓటును అమ్ముకోవద్దని నిజాన్ని గెలిపించాలని సీపీఎం అండగా ఉంటుందని హామీ ఇస్తున్నారు.ఆశయం కోసం శ్రమించేది ఎవరో పదవులు కోసం పని చేసేది ఎవరో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో:సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,పొన్న%శీ%పల్లి ప్రసాద్,అర్వపల్లి జగన్మోహన్ రావు,మోరంపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్ట బందోబస్తు , ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**– సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సి ఆర్ పి సి) విధింపు**

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి,**




సాయంత్రం 05.00 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రచారాలు చేయరాదు, ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినచో వారిపైన ఎన్నికల నిబంధన ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి అనుచరులు, మద్దతుదారులు ఎవరైనా ఓటర్లను డబ్బులు, మద్యం, బహుమతులు, వివిధ రూపేనా ప్రలోభ పెట్టడం కాని భయపెట్టడం కాని చేసిన వారిపైన ఎలక్షన్ నిబంధన ప్రకారం మరియు బిఎన్ఎస్ మరియు వివిధ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొనబడతాయి. అలాగే ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ చుట్టూ 100 మీటర్ల లోపు మరియు 200 మీటర్ల లోపు మార్కింగ్ చేయడం జరుగుతుంది, ఎవరైనా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ( 144 సి ఆర్ పి సి) సెక్షన్ ను ఉల్లంఘించిన వారిపైన కఠిన చర్యలు తీసుకొనబడతాయి. ఎలక్షన్లు సజావుగా జరగడం కోసం రౌడీ షీటర్ లను మరియు గ్రామాలలో ఇబ్బందులను సృష్టించే వ్యక్తులను బెల్ట్ షాప్ యజమానులను బైండోవర్ చేయడం జరిగింది. బైండోవర్ అయిన వ్యక్తులు ఎవరైనా అలజడులు, గొడవలు, గలాటలు సృష్టించిన వారి పైన కేసులు నమోదు చేసి లక్ష రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుంది. సుమారు 200 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది , కావున మండల ప్రజలందరూ ఎన్నికలు శాంతియుతంగా సాగేతందుకు ఎన్నికల అధికారులకు , పోలీసు వారికి సహకరించాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ ప్రజలను కోరారు...

# గ్రామ సర్పంచ్ విజయమ్మకు బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు....

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి,**

సర్పంచ్ అభ్యర్థిగా చింతపల్లి వేణు రావు బలపరిచిన చింతపల్లి విజయమ్మనీ, క్రమ సంఖ్య – 3 లో బ్యాట్ గుర్తుకు ఓటువేసి గెలిపించుకుందాం... కందికట్కూరు గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న విజయమ్మ మాట్లాడుతూ..... గ్రామ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు, గ్రామానికి సిసి కెమెరాలు, యువత సంబంధించిన ప్రత్యేకమైన ఓపెన్ జిమ్మును ఏర్పాటు చేస్తానని, మురికి కాలువల నిర్మాణం చేస్తానని మాట్లాడారు, ఈ ర్యాలీలో గ్రామ కుల సంఘాలు భారీగా మహిళలు యువకులు పాల్గొన్నారు...



‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456